ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

**సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +**



మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 24 | గురువారం 23 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## పిపిపి అంటే పబ్లిక్ ప్రాపర్టీపై
# ప్రైవేటు పెత్తనం



- పిపిపి విధానంపై వైసీపీ నిరసనలకు సిద్ధం
- 28న నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, నిరసనలు..
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రజలూ వ్యతిరేకిస్తున్నారు..
- అబద్ధాలు చెప్పి దబాయించడం చంద్రబాబుకు అలవాటే.. సజ్జల
- పోస్టర్లు విడుదల చేసిన వైసీపీ శ్రేణులు

**తాడేపల్లి, అక్టోబర్ 22 :**

పిపిపి అంటే పబ్లిక్ ప్రాపర్టీపై ప్రైవేటు పెత్తనమనీ, పీపీపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలకు వైఎస్సార్సీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ధర్నాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ నేతలు పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, అరుణ్ కుమార్, మాజీ మంత్రి

మిగతా 2లో



## ఏపీ..యూఏఈ మధ్య
# పారిశ్రామిక బంధం



- ఏపీ-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేందుకు సహకరించండి
- షిప్ బిల్డింగ్ నుంచి డేటా సెంటర్ల వరకు ఏపీలో అపారమైన అవకాశాలు
- యూఏఈలోని తెలుగువారి అభివృద్ధికి తోడ్పాటు అందించండి
- మోదీ చొరవతోనే దేశంలో విప్లవాత్మక మార్పులు
- దుబాయ్‌లోని భారత ఎంబసీ ప్రతినిధులతో జరిగిన భేటీలో సీఎం

వివరాలు 2లో

దుబాయ్ చేరుకున్న సిఎం చంద్రబాబునాయుడు భారత రాయభారకార్యలయ ప్రతినిధులతో సమావేశమయ్యారు.దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ కంపెనీల వివరాలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.

## అత్యాచారలకు పాల్పడితే
# కఠినశిక్షలు



**మహిళల జోలికి వస్తే ఉక్కుపాదంతో అణచివేస్తాం**
**గురుకుల పాఠశాల విద్యార్థిని ఘటనపై లోకేశ్**

**అమరావతి, అక్టోబర్ 22 :**

అత్యాచార ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటనపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యానని తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. తుని గురుకుల పాఠశాల

2లో

## బల్క్ డ్రగ్ పార్క్ వద్దు



వివరాలు 2లో

**బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీని రద్దు చేస్తాం..**
**అధికారంలోకి రాగానే చర్యలు..**
**ఆందోళనకారులకు బొత్స హామీ..**

# సుంకాలు తగ్గిస్తారట

- ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఆసక్తి...
- 50శాతం నుండి 16కి తగ్గనున్న సుంకాలు..
- ఏసియన్ సమావేశంలో కుదరనున్న ఒప్పందం..
- ఖరారు చేసిన భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ



**వాషింగ్టన్, అక్టోబర్ 22 :**


సుంకాలను తగ్గించేందుకు భారత్ అమెరికాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరనుంది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందానికి భారత్-అమెరికాలు చాలా దగ్గరగా ఉన్నాయని, దీంతో భారత దిగుమతులపై అమెరికా సుంకాలు 50శాతం నుండి 15 నుండి 16శాతానికి తగ్గనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇంధనం, వ్యవసాయంపై ఆధారపడిన ఈ ఒప్పందంతో, క్రమంగా భారత్ రష్యా నుండి ముడి చమురు దిగుమతులు తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపాయి. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఈ అంశంపై బుధవారం

మిగతా 2లో

# రూపాయి

## బలోపేతానికి ముందుకొచ్చిన ఆర్బీఐ

- దిగజారుతున్న రూపాయి విలువ నిరోధించే చర్యలు
- ఆగస్టులో 1.6శాతానికి పడిపోయిన రూ..విలువ
- డాలర్లకంటే బంగారం నిల్వలకే ప్రాధాన్యత..
- ఆర్బీఐ వద్ద 880.18 టన్నుల బంగారం నిల్వలు
- సంక్షోభంలో బంగారమే సురక్షితం..



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 22:**

అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు

మిగతా 2లో

## దాల్‌మిల్ సూరి
# దొరికాడు




వివరాలు 2లో

**వ్యాపారాల పేరుతో రూ 300ల కోట్ల టోకరా..**
**57కేసులు నమోదు... ఎస్పీ సతీష్‌కుమార్...**



## షరాఫ్ జీ..
# మా రాష్ట్రానికి రండి



- షరాఫ్ డీజ సంస్థ వ్యవస్థాపకుడితో సీఎం భేటీ
- రాష్ట్రంలో పెట్టుబడులపై కొనసాగిన చర్చ
- మౌలిక వసతులు, మానవ వనరుల లభ్యతపై వివరణ..
- లాజిస్టిక్స్, గిడ్డంగుల ఏర్పాటుకు రావాలని పిలుపు..
- సానుకూలంగా స్పందించిన షరాఫ్..

**దుబాయ్, అక్టోబర్ 22 :**

షరాఫ్ గ్రూప్ వైస్ ఛైర్మన్, షరాఫ్ డీజీ సంస్థ వ్యవస్థాపకుడు షరాఫుద్దీన్ షరాఫ్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలపై షరాఫ్‌తో చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మౌలిక వసతులు, మావన వనరుల లభ్యత, అలాగే ఇతర అనుకూలతల గురించి

మిగతా 2లో



# ఏపీ..యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం

(మొదటి పేజి (తరువాయి)

ఆంధ్రప్రదేశ్-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయిలోని భారత రాయబార కార్యాలయం ప్రతినిధులను కోరారు. పెట్టుబడుల సాధనకు, నవంబర్ నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానాలు పలికేందుకు యూఏఈలో మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం సీఎం చంద్రబాబు దుబాయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్, అబుదాబి దేశాల్లో భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. దుబాయ్ ఇండియన్ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబిలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ కంపెనీల వివరాలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. గూగుల్ సంస్థ విశాఖలో అతిపెద్ద డేటా ఏఐ హబ్ 15 బిలియన్ డాలర్లతో పెట్టుబడులు పెడుతోందని సీఎం వారికి వివరించారు. ఏపీకి 1054 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు. యూఏఈ దేశాల సావరీన్ ఫండ్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపైనా వారితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా దుబాయ్ సహా వివిధ దేశాల కంపెనీలకు వివరించాలని ఎంబసీ ప్రతినిధులకు సీఎం సూచించారు. యూఏఈ -ఏపీ పారిశ్రామిక బంధం ధృఢంగా ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ దేశాలకు చెందిన వివిధ సంస్థలు ముందుకు వచ్చిన నేపథ్యంలో ఏపీలో ఉన్న అవకాశాలను ఆయా దేశాల్లోని కంపెనీలకు వివరించాలని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని అన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖ పట్నంలో సీఐఐతో కలిసి భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని... యూఏఈలోని వివిధ సంస్థలను ఆ సదస్సుకు ఆహ్వానిస్తున్నామని దుబాయిలోని భారత ఎంబసీ ప్రతినిధులకు సీఎం తెలిపారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో చాలా మార్పులు వచ్చాయని.. భారత్ ను పెద్ద ఎత్తున ఆయన ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెరగడానికి ప్రధాని చేస్తున్న కృషే కారణమని ముఖ్యమంత్రి తెలిపారు.



**విద్య వైద్య రంగాల్లో యూఏఈ ఆసక్తి..**

ట్రేడ్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత్ దేశానికి యూఏఈ భాగస్వామిగా ఉందని దుబాయ్‌లోని కాన్సులేట్ జనరల్ సతీష్ కుమార్ శివన్ వివరించారు. ఇరుదేశాల పరస్పర పెట్టుబడులతో బంధం మరింత బలపడిందని సీఎంకు వివరించారు. మూడేళ్లలో 50 శాతం మేర ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం యూఏఈ టెక్నాలజీ రంగంపై ఎక్కువగా వ్యయం చేస్తోందని భారత్ నుంచి వచ్చే నిపుణులకు భారీ ఎత్తున అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. ప్రస్తుతం యూఏఈ నాన్ ఆయిల్ ఎకానమీ వైపుగా దృష్టి పెట్టిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని సీఎంకు సతీష్ కుమార్ శివన్ తెలిపారు. మరోవైపు యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టుబడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాథ్ తెలిపారు. భారత్ లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సీఎంకు సాదర స్వాగతం...**

దుబాయ్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవసరమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. యూఏఈలో తెలుగువాళ్లు ఉన్నారని... వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. దుబాయ్ లో తన పర్యటన చివరి రోజున తెలుగు డయాస్పోరా కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి దుబాయ్ కు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు స్థానిక తెలుగు ప్రజలు విమానాశ్రయానికి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. దుబాయిలో ఉన్న తెలుగు వారు.. ప్రత్యేకించి మహిళలు తెలుగు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం తెలియచేశారు. తనకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని సీఎం అప్యాయంగా పలకరించారు.

# బల్క్ డ్రగ్ పార్క్ వద్దు.. వైసీపీ మద్దతు

**అనకాపల్లి, అక్టోబర్ 22 :**

ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. బుధవారం వైఎస్సార్‌సీపీ బృందం వాళ్లను పరామర్శించి సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన అనంతరం బొత్స మీడియాతో మాట్లాడుతూ.. మత్స్యకారులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని వైఎస్ జగన్‌కు వివరించారు. ఆయన ఆదేశాలతోనే మేం ఇక్కడికి వచ్చాం. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. కూటమి ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండని హెచ్చరించారు. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అంటూ పలువురు బొత్స వద్ద వాపోయారు. ఈ సందర్భంగా మత్స్యకారులను ఉద్దేశిస్తూ బొత్స మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మీ కోరికను నెరవేరుస్తారు. ఈ పోరాటంలో కూటమి ప్రభుత్వం పెడుతున్న కేసులను.. జగన్ అధికారంలోకి వచ్చాక తొలగిస్తారు. మీతో పాటు మేము పోరాటం చేస్తాం. మీకు అండగా మేముంటాం. తప్పు చేసిన కూటమికి శిక్ష తప్పదు. మీరు చెప్పిన ప్రతి మాటను వైఎస్ జగన్ దృష్టికి వెళ్తాం. త్వరలో రాజయ్యపేటకు జగన్ వస్తారని బొత్స తెలిపారు. దీక్షాశిబిరానికి వైఎస్సార్ సీపీ నేతలు వెళ్లనీయకుండా పోలీసులు ఆంక్షలను విధించారు. అయితే వాటిని దాటుకుని నేతలు అక్కడికి చేరుకున్నారు. దీనిపై బొత్స మాట్లాడుతూ.. రాజయ్యపేట పర్యటనపై అనేక ఆంక్షలు పెట్టారు. కనీస మానవత్వం



లేకుండా కూటమి వ్యవహరిస్తోంది. గ్రామస్తులను ఆధార్ కార్డులు చూపించమని అడుగుతున్నారు. ఏమైనా సంఘ విద్రోహశక్తులా అని బొత్స నిలదీశారు.

# దాల్‌మిల్ సూరి దొరికాడు.. శభాష్ పోలీస్

## వ్యాపారాల పేరుతో టోకరా... రూ 300ల కోట్లు మోసం... నిందుతుడి ఆస్తులు జప్తు చేసే ప్రక్రియ ప్రారంభం

## ఇలాంటి మోసగాళ్లతో అప్రమత్తంగా వుండాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ హితవు..

**పుట్టపర్తి, అక్టోబర్ 22 :**

ఎక్స్‌పోర్ట్ వ్యాపారాలపేరుతో మాయమాటలు చెప్పి రూ 300ల కోట్లకు టోకరా పెట్టిన మోసగాడు మోరిమిశెట్టి సూరి అలియాస్ దాల్‌మిల్ సూరి పోలీసుల చేతికి దొరికాడు. బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ పుట్టపర్తిలోని ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. కొత్తచెరువుకు చెందిన దాల్‌మిల్ సూరి అనే నిందుతుడు గత కొన్నేళ్లుగా రైతులకు, ఇతర వ్యాపారస్తులకు మోసం చేసి సుమారు రూ 300ల కోట్ల రూపాయలు మోసం చేశాడని తెలిపారు. కుటుంబంలోని వారి సహకారంతోనే ఈమోసం జరిగిందన్నారు. వ్యాపారాల పేరుతో మోసాలు, భూవివాద హత్యాయత్నం కేసులో గత ఆరునెలల నుండి సూరి పరారీలో వున్నాడన్నారు. అతని ఆచూకీని చాకచక్యంగా గుర్తించి వరంగల్ లో అరెస్టు చేశామన్నారు.తన వ్యాపార వ్యూహాలతో రైతన్నలకు అధిక లాభాలు చూపించి వారితో అప్పుమీద ఆహారధాన్యాలను కొనుగోలు చేయడం డబ్బులు ఎగ్గొట్టడం, మరికొంతమంది రైతులతో, వ్యాపారస్తులతో ఇతర ప్రాంతాలో వ్యాపారాలు చేస్తే అధిక లాభాలు అర్జించవచ్చని ఆశచూపి వారి వద్దనుండి డబ్బును తీసుకుని మోసం చేయడం లాంటి అనేక నేరాలకు పాల్పడ్డాడన్నారు. వీటితో పాటు అనేక శారీరక నేరాలు, మోసాలు, వైట్‌కాలర్ నేరాలు, ఎస్సీ, ఎస్టీలపై దౌర్జన్యం లాంటి నేరాలలో నిందుతుడన్నారు. ఇతనిపై శ్రీ సత్యసాయి జిల్లాలో 26కేసులు, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్రలలో కేసులు కలిపి మొత్తం 57 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇతనితోపాటు తన తమ్ముడు పాండు, కుటుంబ సభ్యులతో కలసి ఈ నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. పదేపదే ఇలాంటి నేరాలకు పాల్పడుతుండటం వల్ల వారిపై ఆర్గనైజ్డ్ క్రైం కింద పీడీ యాక్టు కింద కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. మాయమాటలు చెప్పి మోసం చేసే ఇలాంటి వారితో రైతన్నలు, ఇతరులు అప్రమత్తంగా వుండాలని ఎస్పీ వివరించారు. ఈకేసులో కీలకంగా వ్యవహరించిన డీఎస్పీ విజయ్‌కుమార్, కొత్తచెరువు సిఐ మారుతీ శంకర్, ఇతర సిబ్బందిని ఎస్పీ అభినందించారు..

**శభాష్ పోలీస్....**

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో నేరస్తులపై ఉక్కుపాదం మోపుతున్నారని, ఎస్పీ పనితీరు చాలా బాగుందని జిల్లా ప్రజలు హర్షిస్తున్నారు. జిల్లాలో ఎక్కడ నేరం జరిగినా కూడా ముందస్తుగా చొరవచూపి సిబ్బందిని అప్రమత్తంచేసి కఠిన చర్యలు చేబడుతున్నారు. అదేవిధంగా నేరస్తులపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తున్నారని ఇలాంటి అధికారి జిల్లాకు రావడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రజలు




అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చాలా పోలీస్‌స్టేషన్లలో నేరస్తులకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సహకారాన్ని అందిస్తూ పబ్బంగడుపుకునే ఇంటి దొంగలపై కూడా కఠినంగా వ్యవహిరంచాలని కొందరు విద్యావంతులంటున్నారు. ఏదేమైనా భగవాన్ సత్యసాయి పేరుతో వున్నా జిల్లాలో నేరాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునే విధంగా వ్యవహరిస్తున్న పోలీస్ బాస్‌ను జిల్లా ప్రజలు అభినందిస్తుండటం గమనార్హం..

# షరాఫ్‌జీ మా రాష్ట్రానికి రండి... సీఎం ఆహ్వానం

## ఏపీలో షిప్ బిల్డింగ్ యూనిట్‌కి ట్రాన్స్ వరల్డ్ గ్రూప్‌కు ఆహ్వానం....

(మొదటి పేజి (తరువాయి)

వివరించారు. బుధవారం యూఏఈలో తొలిరోజు పర్యటనలో భాగంగా షరాఫ్ గ్రూప్ వైస్ ఛైర్మన్‌తో సమావేశమైన సీఎం... ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్ ప్రాజెక్టుల ఏర్పాటు గురించి ప్రధానంగా చర్చించారు. షరాఫ్ గ్రూప్ ఇప్పటికే భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో లాజిస్టిక్స్ పార్కులను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఏపీ చేపట్టిన పారిశ్రామిక కారిడార్లలో ఆధునిక లాజిస్టిక్స్ పార్క్‌లు, గిడ్డంగులు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. దీనికి ఆసక్తి చూపిన షరాఫ్ గ్రూప్ తమ అనుబంధ సంస్థ అయిన హింద్ టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్, గిడ్డంగి సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి కనబరిచింది. ఇందుకోసం రైల్వే, పోర్ట్ అనుసంధానం కలిగిన ప్రాంతాన్ని గుర్తించాలని షరాఫ్ గ్రూప్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**అవసరమైతే పాలసీల్లో మార్పులు చేస్తాం**

'మా రాష్ట్రంలో పోర్టులు, నేషనల్ హైవేలు విస్తారంగా ఉన్నాయి. కార్గో రవాణాకు రాష్ట్రం అనుకూలం. మేం ఇప్పుడు కొత్త పాలసీలు తెచ్చాం. రాష్ట్రానికి మేలు జరుగుతుందనుకుంటే పాలసీల్లో మార్పులు తేవడానికి సిద్ధం. లాజిస్టిక్స్‌పై 14 శాతం ఖర్చు పెడుతున్నాం. దీన్ని 8 నుంచి 9 శాతానికి తగ్గించాలని చూస్తున్నాం. ఇందుకోసం పోర్టులు, జాతీయ రహదారులు, రైల్వే, రహదారి ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. లాజిస్టిక్ వ్యయం తగ్గించడానికి సహకరించండి. రాయలసీమలో ఆటోమొబైల్ పరిశ్రమలు వస్తున్నాయి. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖలో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు హాజరుకండి.' అని షరాఫ్ గ్రూప్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి అన్నారు. దీనికి స్పందించిన ఆ సంస్థ ప్రతినిధులు భారత్‌లో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నామని, ఆంధ్రప్రదేశ్‌కు తప్పనిసరిగా వస్తామని చెప్పారు.

**ఏపీలో షిప్ బిల్డింగ్ యూనిట్‌కి ట్రాన్స్ వరల్డ్ గ్రూప్‌కు ఆహ్వానం....**

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానాలకు యూఏఈ పారిశ్రామిక వేత్తలు సానుకూలంగా స్పందిస్తున్నారు. యూఏఈలో మూడు రోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు దుబాయ్ లో బుధవారం పర్యటించిన చంద్రబాబు..అక్కడి పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహించారు. దీంట్లో భాగంగా ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ ఛైర్మన్ రమేష్ ఎస్ రామకృష్ణన్, బుర్జిల్ హెల్త్ కేర్ హెూల్డింగ్స్ ఛైర్మన్ షంషీర్ వయాలిల్‌తో ముఖ్యమంత్రి వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. ఈ క్రమంలో షిప్ బిల్డింగ్, లాజిస్టిక్స్ రంగంలో పేరొందిన ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ ఛైర్మన్‌కు రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధిపై సీఎం వివరించారు. సుదీర్ఘ తీర ప్రాంతం ఉందని..పోర్టులు, ఎయిర్ పోర్టుల నిర్మాణంతోపాటు... షిప్ బిల్డింగ్ ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నట్టు సీఎం ఆ సంస్థ ఛైర్మన్ రామకృష్ణన్‌కు తెలిపారు. దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ యూనిట్ నిర్మించే దిశగా ప్రణాళికలు చేస్తున్నట్టు వివరించారు. దీనిపై ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ సానుకూలంగా స్పందించింది. ఏపీలో షిప్ బిల్డింగ్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. రాష్ట్రంలో లాజిస్టిక్స్ వ్యయం తగ్గించే ఆలోచనలతో తాము పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టులు త్వరలోనే అందుబాటులోకి రానున్నట్టు సీఎం చెప్పారు. రైలు, పోర్టులు, ఎయిర్ పోర్టుల కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు రూపొందించినట్టు ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు.

**వైద్యారోగ్య రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం**

అబుదాబిలోని వైద్యారోగ్య రంగంలో ప్రతిష్టాత్మక సంస్థ బుర్జిల్ హెల్త్ కేర్ హెూల్డింగ్స్ ఛైర్మన్ షంషీర్ వయాలిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఆ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బుర్జిల్ హెల్త్ కేర్ హెూల్డింగ్స్ సంస్థ ఆసక్తి కనబరిచింది. తిరుపతిలో స్పెషల్ క్యాన్సర్ సెంటర్ నిర్మాణానికి ముందుకు వచ్చింది. రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్‌పై తమ సంస్థకు విశేషమైన అనుభవం ఉందని సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. అబుదాబిలో అతి పెద్ద క్యాన్సర్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్టు తెలిపింది. బుర్జిల్ సంస్థ ఛైర్మన్‌తో భేటీలో భాగంగా వైద్యారోగ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులను సీఎం వివరించారు. వైద్యారోగ్య రంగంలో ప్రివెంటివ్-క్యూరేటీవ్ అనే విధానాన్ని అవలంభిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో హెల్త్ కార్డుల డిజటలీకరణ ప్రాజెక్టును పైలెట్ గా చేపట్టినట్టు చంద్రబాబు వివరించారు.

# సుంకాలు తగ్గిస్తారట

(మొదటి పేజి (తరువాయి)

జాతీయ మీడియాలో ఒక కథనం ప్రచురితమైంది. అమెరికాతో చర్చల్లో భాగంగా, జన్యుపరంగా మార్పులు చేయని మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచడానికి భారత్ అనుమతించే అవకాశం ఉందని ఆ కథనం పేర్కొంది. ఈ ఒప్పందంలో సుంకాలు మరియు మార్కెట్ యాక్సెస్‌ను క్రమానుగతంగా సమీక్షించే యంత్రాంగం కూడా ఉండవచ్చని తెలిపింది. ఈ నెలలో జరగనున్న ఏసియన్ శిఖరాగ్ర సమావేశంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని నివేదించింది. భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వైట్‌హౌస్ స్పందించాల్సి వుంది. మంగళవారం భారత ప్రధాని మోడీతో మాట్లాడానని, ఎక్కువగా వాణిజ్యంపై దృష్టిసారించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇంధనంపై కూడా చర్చలు జరిపామని ఆయన అన్నారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తుందని మోడీ తనకు హామీ ఇచ్చారని చెప్పుకొచ్చారు. అయితే ట్రంప్, తాను చర్చలు జరిపామని మోడీ కూడా స్పష్టం చేశారు. చర్చలకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదు.

# రూపాయి బలోపేతానికి ముందుకు

(మొదటి పేజి (తరువాయి)

ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది.దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పబ్లిక్ ప్రాపర్టీపై ప్రైవేటు పెత్తనం

(మొదటి పేజి (తరువాయి)

వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ హయాంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. అబద్ధాలు చెప్పి దబాయించడం చంద్రబాబు అలవాటే. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకిస్తున్నారు. వైఎస్ జగన్ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేశారు. కోవిడ్ తర్వాత ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. కూటమి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుంది. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ దుర్మార్గ చర్య. దీనిపై ప్రజల్లో కూడా వ్యతిరేకత బాగా పెరిగింది. ప్రభుత్వం వెనక్కు తగ్గే వరకు పోరాటం చేస్తాం. ఇది రాజకీయాల కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే. ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నిరసన ర్యాలీలు చేస్తాం. ప్రజాస్వామ్య వాదులంతా హాజరు కావాలని కోరుకుంటున్నాం. ఇప్పటికే కోటి సంతకాల సేకరణ ఉధృతంగా జరుగుతోంది. ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. స్వచ్ఛందంగా ప్రజా సంఘాలు, మేధావులు ఈ పోరాటంలో పాల్గొంటున్నారు. అందులో భాగంగానే ఈనెల 28న అసెంబ్లీ నియోజకవర్గాలలో ర్యాలీలు చేయబోతున్నాం. తర్వాత నవంబర్ 12న జిల్లా కేంద్రాలలో కూడా ర్యాలీలు చేస్తాం. కోటి సంతకాలు పూర్తి చేసుకుని వాటిని నవంబర్ 23న జిల్లాలకు తరలిస్తాం. అనంతరం కేంద్ర కార్యాలయానికి వస్తాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణను ఆపాలి. పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్యం, వైద్య విద్యను అందించాలన్నది వైఎస్ జగన్ ఉద్దేశం. అందుకే 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతాయి. ఒక్కరోజులో ఏ కాలేజీ పూర్తి కాదు. ఎయిమ్స్ లాంటి సంస్థ పూర్తవటానికే తొమ్మిదేళ్లు పట్టింది. పులివెందుల కాలేజీ పూర్తయినా చంద్రబాబు సీట్లు రాకుండా అడ్డుకున్నారు. పాడేరు కాలేజీకి 50 సీట్లు చాలని మిగతావి రాకుండా అడ్డుకున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు చొప్పున నాలుగైదేళ్లు ఖర్చు చేస్తే కాలేజీలన్నీ అందుబాటులోకి వస్తాయి. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని చంద్రబాబు కొత్త భాష్యం చెప్తున్నారు. లాభాల కోసమే ప్రైవేటు వ్యక్తులు మెడికల్ కాలేజీలతో వ్యాపారం చేస్తారు. ఇప్పటికే ఎవరెవరికి ఏ కాలేజీని దోచి పెట్టాలో నిర్ణయం తీసుకున్నారు. ఇక పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. ఇలాంటి విధ్వంసాన్ని ఏపీలో ఎప్పుడూ చూడలేదు. కానీ, తన మీడియా పవర్తో ఎదుటి వారిపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు.


# అత్యాచారాలకు పాల్పడితే ...

(మొదటి పేజి (తరువాయి)

సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ నుంచి బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కామాంధుడు.. ఓ నిర్మానుష్య ప్రాంతంలో మైనర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి నిలదీయగా నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నారాయణను అదుపులోకి తీసుకున్నారు. తుని ఘటనపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు స్పందిస్తూ.. నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కిడ్నాప్, అత్యాచారం కిందకు వచ్చే వివిధ కఠిన సెక్షన్లు నమోదు చేశామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేశామని.. సాయంత్రానికి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఏ పార్టీలకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో పార్టీల మధ్య గొడవలు సృష్టించేందుకు వీడియోలు వైరల్ చేస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

# బంగారం, వెండి ధరల్లో దిద్దుబాటు

## బంగారం రూ 9వేలు, వెండి రూ 7వేలు తగ్గుదల



**హైదరాబాద్, అక్టోబర్ 22::**

రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# పామిడి పోలీసు స్టేషన్ తనిఖీ

## శాంతిభద్రతలు, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, చోరీలపై సమీక్ష .. ఎస్పీ జగదీష్..

**పామిడి, అక్టోబర్ 22:**
పామిడి పోలీసుస్టేషన్‌ను జిల్లా ఎస్పీ జగదీష్ బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించిన ఆయన శాంతిభద్రతలు, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, చోరీలు ఇతరత్రా వాటిపై సమీక్షించారు. ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చట్ట వ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచుతూ శాంతిభద్రతలను పరిరక్షించాలన్నారు. పెండింగ్ కేసులు వివరాలను అడిగి తెలుసుకుంటూ ఇప్పటివరకూ ఎన్ని కేసులు పరిస్కారం అయ్యాయి.. మిగిలినవి ఎందుకు పరిస్కారం కాలేదని ప్రశ్నిస్తూ త్వరతగతిన ఛార్జ్ సీట్ వేసి బాదితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, వచ్చిన పిర్యాదులపై తక్షణం స్పందించి పరిష్కరిస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకాన్ని పెంచేవిధంగా సేవలను అందించాలని ఆదేశించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పామిడిలో గత ఏడాదితో పోల్చుకుంటే ప్రస్తుత ఏడాది నేరాల సంఖ్య తగ్గింది. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి వాటిని అరికట్టడానికి చర్యలు చేపడతామని తెలిపారు. చోరీల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అందులో బాగంగానే గస్తీలను ముమ్మరం, డ్రోన్ల ద్వార పర్యవేక్షణ చేస్తూనే అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను తీసుకుంటున్నామని ఈక్రమంలో ప్రజల నుండి సహకారం ఉన్నట్లైతే చోరీలను పూర్తిగా నిర్మూలించవచ్చని వెల్లడించారు. అంతకుముందు జిల్లా ఎస్పీ జగదీష్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాసులు, పామిడి సిఐ యుగంధర్, గుంతకల్లు 2వ పట్టణ సిఐ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జగదీష్


పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్

# కొమరం భీమ్, అష్ఫాఖుల్లాఖాన్ జయంతి వేడుకలు

**గుత్తి, అక్టోబర్ 22:**
గుత్తి పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో పెన్షనర్ల అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, జెన్నే కుల్లాయిబాబు కోశాధికారి ఆధ్వర్యంలో విప్లవ గిరిజన నాయకుడు కొమరం భీమ్ 124వ జయంతి, కవి, స్వాతంత్ర్య సమర యోధుడు అష్ఫాఖుల్లాఖాన్ 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కొమరం భీమ్, అష్ఫాల్లాఖాన్ చిత్రపటాలకు జెన్నే కుల్లాయిబాబు కోశాధికారి విజయ లక్ష్మి పూల మాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ కొమరం భీమ్ తెలంగాణ విముక్తి కోసం అసఫ్‌జాహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన అదిలాబాద్ జిల్లా కు చెందిన గిరిజనోద్యమ నాయకుడు.పదిహేనేళ్ల వయసు లో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా ,కొమరం కుటుంబం కరిమేర ప్రాంతంలో ని సర్దాపూ ర్ కు వలస వెళ్ళింది. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడు.భారత కవి అష్ఫా ఖుల్లా ఖాన్ చాలా త్వరగా బానిస సంకెళ్ళు తెగిపోతాయి.దేశంలో ని ఏడు కోట్ల ముస్లిం లలో దేశ స్వాతంత్ర్య ము కోసం ఉరి కంబాన్ని ఎక్కబోతున్న మొట్ట మొదటి అదృష్ట వంతుడు గా గర్వపడు తున్నాను అంటూ అష్ఫా ఖుల్లా ఖాన్ ఉరి తాడును ముద్దాడి మెడలో తానే వేసుకున్నాడు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, షైక్షా వలి,నారాయణరెడ్డి, విజయలక్ష్మి, గోవిందప్ప, దేవదాస్, లక్ష్మీ నారాయణరెడ్డి, అస్సన్ అహమ్మద్,నారాయణ శెట్టి, చెన్నారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.



జాతీయ నేతల జయంతి వేడుకలు నిర్వహిస్తున్న పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు

# అనంత జిల్లా పోలీస్ అధికార సంఘానికి రిజిస్ట్రేషన్ ఉందా...

## మునిసిపల్ వైస్ ఛైర్మన్ షేక్షావలి ..

**తాడిపత్రి, అక్టోబర్ 22:**
అనంతపురం జిల్లా పోలీస్ అధికార సంఘానికి రిజిస్ట్రేషన్ ఉందా, రిజిస్ట్రేషన్ ఉంటే దానిని ఎస్ఐ సాకే త్రిలోకనాథ్ పత్రికా ముఖంగా తెలియజేయాలని మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్షావలి డిమాండ్ చేశారు. శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి నివాసంలో బుధవారం తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మునిసిపల్ చైర్మన్ షేక్షావలి మాట్లాడుతూ సాకే త్రిలోకనాథ్ 30 సంవత్సరాల నుంచి అనంతపురం పట్టణ పరిధిలోనే విధులు నిర్వహిస్తున్నారని, ఆయనకు ట్రాన్స్‌ఫర్లు ఉండవా అని ప్రశ్నించారు. తోటి పోలీసులకు ట్రాన్స్‌ఫర్లు ఉంటాయని, అవి త్రిలోకనాథ్‌కు వర్తించవా అన్నారు. యునిఫాం ఉండదా, ఏ రోజైనా యూనిఫాం వేసుకొని డ్యూటీ చేశారా అన్నారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి ప్రస్తుతం ఎస్ఐ అయ్యే వరకు అనంతపురం పట్టణం నుంచి పక్కకు కదిలారా అన్నారు. తిరుపతి వెస్ట్‌కి ట్రాన్స్‌ఫర్ అయితే తిరిగి అనంతపురంలో డిఓ తీసుకొని విధులు నిర్వహిస్తున్నారన్నారు. సంవత్సరం పదవీకాలం ఉన్నవారు కూడా బయట విధులు నిర్వహిస్తున్నారని, ఆయనకు మాత్రం రూల్స్ వర్తించవన్నారు., కేవలం ఎస్పీ ఆఫీస్ వద్ద టైంపాస్ చేసుకొని తిరుగుతున్నారని అన్నారు.

డ్యూటీ వివరాలు, ఎన్ని సంవత్సరాలుగా అనంతపురంలో విధులు నిర్వహిస్తున్నారో, ఎలా చేస్తున్నారో అన్న వివరాలు ఆర్.టి.ఐ ద్వారా అడగబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రకాష్ అనే ఎ.ఆర్ కానిస్టేబుల్ టిఏ/డిఎల సరెండర్స్ గురించి అడిగినందుకు డిస్మిస్ చేస్తే, ఆ రోజు ఏమైంది మీ పోలీస్ అధికార సంఘానికి అని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వంలో కడపలో ఇంటెలిజెన్స్ సీఐ మీద దాడి చేస్తే ఆ రోజు ఏమైంది మీ పోలీస్ అధికార సంఘం అన్నారు. రోజా మంత్రిగా ఉన్నప్పుడూ ఒక సీఐని చెప్పుతో కొడతా అంటే ఏమైంది మీ పోలీస్ అధికార సంఘమన్నారు., ఇంటెలిజెన్స్ డిజిగా వెంకటేశ్వరులు ఉన్నప్పుడు వైకాపా నేతలు నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని, ఆరోజు మీనోరు మూగబోయిందా అన్నారు. పోలీస్ అధికార సంఘం కేవలం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడూ మాత్రమే ఈ సంఘం ప్రెస్‌మీట్‌లు పెడుతుందా అన్నారు. వైకాపా ప్రభుత్వంలో మీ అధికార సంఘం ఎక్కడ పోయిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంటే భయమా లేక మీకు అపారమైన భక్తి ఉందా అని అన్నారు. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరికి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఎందుకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి కాళ్ళు విరగ గొడతాం, రివాల్వర్‌తో కాలుస్తాం అంటే తాము గాజులు తొడుక్కొని ఉండాలా అని అన్నారు. గత ప్రభుత్వంలో పోలీసులతో కొట్టించుకొని, అక్రమ కేసులు పెట్టించుకొని జైలు పాలు అయ్యామని, ఇప్పుడు కూడా ఇవన్నీ భరించాలా అన్నారు. ఐనా ఏఎస్పీ ఇష్టం వచ్చినట్టు అక్రమ కేసులు పెడుతుంటే తాము ఊరుకోవాలా అన్నారు. యాడికి మండలం వెంకన్న పల్లె గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలపై వైకాపా వారు వేటకొడవళ్లతో దాడిచేసి గాయపరిస్తే, వారిని ఈ రోజు వరకు అరెస్ట్ చేయలేదన్నారు. పైగా 10 రోజుల తరువాత ఏఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకొని భాదితుల మీద రేప్ కేసు నమోదు చేయించాడన్నారు. అసలు ఎటువంటి వైద్య పరీక్షలు చేయకుండానే రేప్ కేస్ పెట్టమని ఏ చట్టంలో ఉందో చెప్పాలన్నారు. పోలీసులు ఏం చేసినా తాము చేతులు ముడుచుకొని కూచోవాలనేది మీ భావనలాగుందన్నారు.

అనంత వెంకటరామిరెడ్డి మీ ప్రభుత్వంలో మీ వైకాపా నేతలు ఇష్టానుసారం చేసినప్పుడు మీరేమి ఘాటుగా విమర్శించారు. తాడిపత్రిలో అప్పటి డిఎస్పీ చైతన్య ఇష్టారాజ్యంగా చేసినప్పుడు నీకు కనపడలేదా, ఈరోజు రాజ్యాంగం గుర్తుకు వస్తోందా అని అన్నారు. ఆఖరికి మహిళా కౌన్సిల్ సభ్యుల మీద 307 కేసులు కట్టినప్పుడు, దాడులు చేసినప్పుడు ఒక్కరోజు కూడా మాట్లాడలేదే అన్నారు. పెద్దారెడ్డి అంటే భయమా అన్నారు. కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు కఠినంగా ఉన్నాయి కాబట్టే ఇలా మాట్లాడుతూ, మీటింగ్‌లు పెడుతున్నావన్నారు. అనంత వెంకట రామిరెడ మరొకమారు ఎమ్మెల్యే కావాలని తపన పడుతున్నట్టు ఉన్నారని, అనంత వెంకట రామిరెడ్డికి అసలు జగన్ టికెట్ ఇవ్వడన్నారు. ఇలాగే మాట్లాడితే ఏదో ఒక రోజు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.


మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్షావలి

### రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన

# యాడికి విజన్ హైస్కూల్ విద్యార్థిని తృషిత

**యాడికి, అక్టోబర్ 22 :**
రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకుయాడికి విజన్ హైస్కూల్ విద్యారిని తృషిత ఎంపికైంది. బుధవారం అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొన్నాయి. గుంతకల్ డివిజన్ తరపున యాడికి విజన్ హైస్కూల్ విద్యార్థిని తృషిత అద్భుతంగా ఆడి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నిక అయింది. మొదటి మ్యాచ్‌లో గుంతకల్ డివిజన్ ధర్మవరం జట్టుపై గెలుపొందింది. రెండవ మ్యాచ్‌లో పుట్టపర్తి జట్టుపై గెలుపొంది ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్‌లో పెనుగొండ జట్టుతో తలపడిన గుంతకల్ డివిజన్ జట్టు అద్భుత పోరాట పటిమ ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది.. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయిన వాలీబాల్ క్రీడాకారులు ఈనెల 27 నుండి 29 వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అనంతపురం జిల్లా జట్టు తరపున పాల్గొంటారు. తృషిత స్థాయి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో విజన్ ఉపాధ్యాయ బృందం వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.


రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విజయం హైస్కూల్ విద్యార్థిని తృషితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


తృషితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

## రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు..

**కనేకల్, అక్టోబర్ 22 :**
అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర చికిత్స చేయించుకున్న కనేకల్ పట్టణంలో దిగువ వీధి ప్రాంత నివాసి మనిగర్ శర్మాస్ కు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం రాయదుర్గంలోని తన స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.2,12,213 రూపాయల విలువైన చెక్కును బాధిత తనయుడు ఎంసీ వలికి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆపరేషన్లు చేయించుకొన్నవారు అవసరమైన రసీదులు సకాలంలో సమర్పిస్తే ఆర్థిక సహాయం అందించే ప్రయత్నం చేస్తానని సూచించారు. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలను నిరుపేద బాధిత రోగులు ఇలాంటి అవకాశాన్నిఅందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ రాజు, మార్కెట్ యాడ్ డైరెక్టర్ చాంద్ బాషా, చెరువు అధ్యక్షుడు బిటి రమేష్,ఎస్కే మల్లికార్జున, మరియు వారి కుమారుడు ఎంసీ వలి, తదితరులు పాల్గొన్నారు


రాయదుర్గంలోని తన నివాసంలో సీఎం నిధి రిలీఫ్ ఫండ్‌చెక్కు బాధితునికి అందజేస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, టిడిపి నాయకులు

# ప్రజాసంక్షేమం, అభివృద్దే వైసీపీ లక్ష్యం

## పి.కొండాపురంలో కోటి సంతకాల సేకరణ.. వైసీపీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి..

**పామిడి, అక్టోబర్ 22:**
ప్రజాసంక్షేమం, అభివృద్దే వైసీపీ లక్ష్యమని పార్టీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గ్రామపంచాయతీ పరిధిలోని పి.కొండాపురంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఆపార్టీ శ్రేణులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈసందర్భంగా నాగూర్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.వేల కోట్లను వెచ్చించి మెడికల్ కళాశాలల నిర్మానాలను ప్రారంభించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. కూటమి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. వ్యవస్థలను అడ్డు పెట్టుకుని పాలకులు వైసీపీ నాయకులను వేధిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి రూ.కోట్లను దండుకోవాలని చూస్తున్నారని వీరి దుశ్చర్యలను అడ్డుకునేందుకు వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు మునగల రంగనాయకులు, నరసింహ, రామచంద్ర, బాబురెడ్డి, జమ్మన్న, పామిడి సూరి, బాబాసాహెబ్, రజాక్, భాస్కర్ రెడ్డి, ఓబులేసు, రామాంజనేయులు, సూర్యనారాయణ, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన వైసీపీ శ్రేణులు

# వాతావరణ శాఖ హెచ్చరికతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## తహసీల్దార్ షేక్షావలి..

**రోళ్ల, అక్టోబర్ 22 :**
మండల తహసీల్దార్ కార్యాలయంలో వాతావరణ శాఖ హెచ్చరికతో ప్రభుత్వం ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ షేక్షావలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు భారీ వరదలు ఉంటున్న నేపథ్యంలో మండల తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ లకు 9553524253, 8088084102,6281624165 కు సమాచారం అందించాలని మండల ప్రజలను కోరారు.అలాగే వర్షాల కారణంగా మండలంలోని వరద ప్రభావంతో తగు జాగ్రత్తలను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.



# ఏపీటీఎఫ్ మండల కార్యవర్గం

## మండల అధ్యక్షుడుగా నూర్ మొహమ్మద్..

**యాడికి, అక్టోబర్ 22 :**
యాడికి మండల కేంద్రంలోని ఎంపీపీ నంబర్ -1 పాఠశాలలో బుధవారం ఏపీటీఎఫ్ మండల సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. మండల అధ్యక్షులుగా ఎ.నూర్ మహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు, గౌరవ అధ్యక్షులుగా బి. జయప్రకాష్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా శ్రీనివాస్ యాదర్, పి. నబిరసూల్ ఎన్నికయ్యారు. ఈ కార్యకమంలో కె. ప్రభాకర్ రెడ్డి, కె.గోపినాథ్, బి. జయ రామిరెడ్డి, ఎం. క్రిష్ణమూర్తి, బి. రామాంజనేయులు, వారిస్, రవికుమర్, నాగరాజు, ప్రతిభారాణి, ఉమా మహేశ్వరి, సారమ్మ, ఇందిరా, భారతి, కుమారి రామ్మోహన్, నరసింహులు వెంకట క్రిష్ణ, చంద్రశేఖర్, శివలక్ష్మి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


మండల అధ్యక్షుడుగా ఎన్నికైన నూర్ మొహమ్మద్


నూతన మండల ఏపీటీఎఫ్ కమిటీ సభ్యులతో ఉపాధ్యాయులు

# ఘనంగా అష్ఫాకుల్లా ఖాన్ జయంతి

## బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి ..

**తాడిపత్రి, అక్టోబర్ 22:**
భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన దేశభక్తుడు, తన కవిత్వంతో భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన విప్లవకారుడు అష్ఫాకుల్లా ఖాన్ జయంతిని పునస్కరించుకొని బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాకోరి రైలు ఘటనతో బ్రిటిష్ పాలకులకు సవాలు విసిరి భారతమాత దాస్య శృంకలాల విముక్తి కోసం పోరాడిన గొప్ప యోధుడన్నారు. అష్ఫాకుల్లా ఖాన్ ఉరికి ముందు మాట్లాడుతూ భారతదేశానికి సేవ చేయడం ప్రతి భారతీయుని అదృష్టమని, అది మన జన్మ హక్కుయని, ఏ మతానికి చెందిన వాడైనా, అతడి మొదటి కర్తవ్యం దేశానికి సేవచేయడమేనని తెలిపారన్నారు. నేను చనిపోతే నా శవం మీద ఈ భూమి యొక్క పిడికెడు మట్టిని వేస్తే నా జన్మ ధన్యమవుతుందని తెలియ చేసిన గొప్ప సమర యోధుడన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన దేశభక్తుడని, తన కవిత్వంతో భారతీయుల స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన గొప్ప విప్లవకారుడు అష్ఫాకుల్లా ఖాన్ యని తెలిపారు.




మాట్లాడుతున్న ఎంపీడీవో జి. లక్ష్మీనరసింహా

# కోరం లేక రెండుసార్లు మండల మీట్ వాయిదా

## ఎంపీడీవో జి. లక్ష్మీనరసింహా..

**ఆత్మకూరు, అక్టోబర్ 22:**
ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం అక్టోబర్ 21న జరగవలసి ఉండగా కోరం లేక వాయిదా పడింది. 22న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో జి. లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. 22న కూడా కోరం లేకపోవడంతో మండల సర్వసభ్య సమావేశం మరోసారి వాయిదా వేశారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది తెలియని పరిస్థితి నెలకొంది.

# బదిలీ అయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలి

## ఎస్‌టియు డిమాండ్ ..

**యాడికి. అక్టోబర్ 22 :**
మండలంలోని వివిధ పాఠశాలల్లో బుధవారం ఉపాధ్యాయుల నుండి సమస్యల సేకరణ - సభ్యత్వ స్వీకరణ కార్యక్రమాన్ని ఎస్‌టియు సభ్యులు చేపట్టారు. ఇన్ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల నుండి మినహాయించాలని బదిలీల్లో భాగంగా బదిలీ అయినప్పటికీ రిలీవర్లు లేక ఇంకా రిలీవ్ కాని వారిని తక్షణమే రిలీవ్ చేయాలని కోరారు. అంతర్ జిల్లా బదిలీల్లో స్పౌజ్ కేటగిరీలో అనంతపురం జిల్లా నుండి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు అంతర్ జిల్లా జిఒ ప్రకారం దరఖాస్తు చేసుకొని ఉన్నప్పటికీ వారికి ఇప్పటికే ఆయా జిల్లాల్లో అదనపు పోస్టులు ఉన్నాయనే కారణంతో ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. ఇది జిఓకు విరుద్ధమని, వెంటనే వారు స్పౌజ్ కేటగిరీలో కోరుకున్న జిల్లాలకు బదిలీ ఉత్తర్వులు ఇవ్వాలని ఎస్‌టియు జిల్లా శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. డిఎస్ సిలో పాఠశాలల్లో చేరిన వారికి జీతాలు ఆలస్యం కాకుండా వెంటనే పొజిషన్ ఐడిలు కేటాయించి జీతాలు మంజూరయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు జిల్లా ఆర్థిక కార్యదర్శి జి ప్రసాద్, జిల్లా కార్యదర్శి కె. కేశవ నాయుడు మండల అధ్యక్షుడు ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ యూరియా, ఎరువులు

## ఎమ్మెల్యే పరిటాల సునీత..

**అనంతపురం, అక్టోబర్ 22:**
గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో సొసైటీల పేరుతో తీసుకున్న రుణాల సంగతి తేల్చాలని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం నగరంలోని ఆర్ కన్వెన్షన్ హాల్లో రాప్తాడు నియోజకవర్గ పిఎసిఎస్ పాలకవర్గం సంఘ సిబ్బంది, ఏడిసిసి బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ సురేఖ, డీజీఎం రాంప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేశవరెడ్డి మాట్లాడుతూ ఏడీసీసీ బ్యాంకు తరపున అన్ని వర్గాల వారికి రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు.


నాలుగు మేకపిల్లలను ఈనిన మేక

## ఒకే ఈతలో నాలుగు మేకపిల్లలు

**తలుపుల, అక్టోబర్ 22:** మండలంలోని నాయనవారిపల్లిలో ఓబులనాయుడుకు చెందిన మేక బుధవారం ఒకే ఈత లో నాలుగు పిల్లలను ఈనింది. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానికులు వాటిని చూడడానికి ఎగబడ్డారు. ఇది చాలా అరుదైన విషయం గా స్థానికులు తెలిపారు. మామూలుగా రెండు పిల్లలు పుడుతుంటాయి. ఇలా ఒకే ఈత లో నాలుగు పిల్లలను పుట్టడం అరుదని వారు అక్షర్యం వ్యక్తం చేస్తున్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అపమత్తంగా ఉండాలి
### తహసీల్దార్ సుబ్బారావు..

**అగళి, అక్టోబర్ 22 :** భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం నుండి మూడు రోజులపాటు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సుబ్బారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం బుధవారం రాత్రికి బలపడనుంది. దీని ప్రభావంతో



ఈరోజు రేపు మీ ప్రాంతాలలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడం అయినది. కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా పశువులు గొర్రెలు మేకల కాపరులు వ్యవసాయ పనులు చేసే రైతులు రైతు కూలీలు చెట్ల కింద విద్యుత్ స్తంభాల వద్ద అలాగే ఇతర ప్రమాదకర ప్రదేశాలలో ఉండకూడదు అని సూచించారు,వర్షాలు కురిసే వేళ పాత మట్టి మిద్దెలు అలాంటి వాటిలో నివాసము ఉండకుండా సురక్షితమైన భవనాలలో ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితులలో సంబంధిత అధికారులకు సమాచారమదించాలని అన్నారు

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### తహసీల్దార్ లక్ష్మీ నరసింహ..

**అమరాపురం, అక్టోబర్ 22:** ప్రస్తుతం వర్షాలు పడడంతో అమరాపురం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాలు పడేటప్పుడు వాగులు, వంకలు దాటవద్దని హెచ్చరించారు. అదేవిధంగా పాఠశాలకు వచ్చే పిల్లలు వచ్చి పోయేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



అలాగే పాత మిద్దెలు, గుడిసెలలో నివాసం ఉన్నవారు వర్షాలు పడేటప్పుడు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభాల వద్ద పొలాలలో స్టార్టర్లు తాకవద్దని తెలిపారు. అదేవిధంగా పిడుగు పడే సమయంలో చెట్ల క్రింద ఉండవద్దని తెలిపారు.

## మండలంలో ఘనంగా దీపావళి వేడుకలు

**అమరాపురం, అక్టోబర్ 22:** మండల పరిధిలో వివిధ గ్రామాలలో దీపావళి పండుగ వేడుకలను బుధవారం ఘనంగా రైతులు, ప్రజలు, మహిళలు జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో శివాలయం, అమ్మవారి దేవాలయాలలో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వెళ్లి పూజలు నిర్వహించారు. సాయంకాలం తమతమ ఇళ్ల వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. చిన్నారులు, పెద్దలు టపాకాయలను పేల్చారు. దీపావళి పండుగ సంబరాలను జరుపుకున్నారు.


బసవేశ్వర స్వామి దేవాలయంలో బసవన్నకు పూలతో అలంకరణ

# వైవిఆర్ ప్రాజెక్టు పరిశీలన

### వర్ష ప్రభావిత గ్రామాల్లో పర్యటన.. తహశీల్దార్ నారాయణస్వామి ..

**ముదిగుబ్బ, అక్టోబర్ 22:** ముదిగుబ్బ మండలం ఏబిపల్లి సమీపంలోని యోగివేమన జలాశయాన్ని(వైవిఆర్ ప్రాజెక్ట్) తహశీల్దార్ నారాయణస్వామి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇరిగేషన్ శాఖ సిబ్బంది సిద్ధారెడ్డితో కలిసి ప్రాజెక్ట్‌లో ఉన్న నీటి స్థాయి ని తెలుసుకున్నారు. ఏ మేరకు వర్షాలు కురిస్తే ప్రాజెక్టు నిండే అవకాశాలు ఉన్నాయని సంబంధిత అధికారులతో తెలుసుకున్నారు. ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ తక్కువగా ఉందని, పైప్రాంతాల నుంచి నీటి ప్రవాహం లేనందున జలాశయం పూర్తిగా నిండలేదని ప్రాజెక్టు ఇంజనీరు పొందరా సమాచారం ఇచ్చారు. అంతకుమునుపు తహశీల్దార్ కొడవండ్లపల్లి, రంగాపురం, ఈదులపల్లి, మర్తాడు గ్రామాలను సందర్శించి


యోగివేమన జలాశయాన్ని సందర్శించిన తహశీల్దార్ నారాయణస్వామి


యోగివేమన జలాశయాన్ని సందర్శించిన తహశీల్దార్ నారాయణస్వామి

వర్ష పరిస్థితులను పరిశీలించారు. ప్రస్తుత వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాత మిద్దెల్లో నివసిస్తున్న వారు సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద నిలవరాదని పేర్కొన్నారు.

గొర్రెల కాపరులు వంకలు, వాగులు, నది పరివాహక ప్రాంతాల్లో రాత్రివేళ గడపకూడదని సూచిస్తూ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ సిబ్బందికి ఆదేశించారు. కొడవండ్లపల్లి వద్ద మద్దిలేరు వాగుపై ఉన్న బ్రిడ్జ్ గతంలో కొట్టుకుపోయిన దాన్ని పునర్నిర్మించగా, ప్రస్తుతం వాహన రాకపోకలు సాగుతున్నాయా, భద్రతా చర్యలు సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను తహసిల్దార్ పరిశీలించారు. మరో రెండు మూడు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లో దండోరాల ద్వారా అప్రమత్తత సూచనలు చేయించామని తెలిపారు. తహశీల్దార్ వెంట వీఆర్వోలు జయరాంరెడ్డి, వీరయ్య, వీఆర్ఏ శ్రీనివాసులు ఉన్నారు.

# తాటిమానుగుంతలో సమస్యలు పరిష్కరించండి

**నంబులపూలకుంట, అక్టోబర్ 22:** మండలంలోని వెలిచెలమల గ్రామ సచివాలయ పరిధిలోని తాటిమానుగుంత గ్రామంలో కొన్ని రోజులుగా తాగునీటి సమస్య ఉందని పంచాయతీ పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని బుధవారం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి యాదల్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు బైఠాయించారు. అదే విధంగా వెలిచెలమల నుండి తాటిమానుగుంత గ్రామం వరకు రోడ్డుకి ఇరువైపుల చెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి వెంటనే స్పందించి తాగునీటి సమస్య, రోడ్డు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం బోరును మరమ్మతు చేసి మంచినీరు అందించాలని గ్రామస్తులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, నాగరాజు, వెంకటయ్య,లక్ష్మయ్య,చిన్న నరసయ్య, ఎర్రయ్య, శివయ్య, వేమయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


తాగునీటి కోసం ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తాటి మానుగుంత గ్రామ ప్రజలు

## వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**నంబులపూలకుంట, అక్టోబర్ 22:** రాబోవు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ దేవేంద్ర నాయక్ వివరించారు. బుధవారం తహసిల్దార్ దేవేంద్ర నాయక్ పెడబల్లి ప్రాజెక్ట్ సందర్శించి చుట్టూ ప్రక్క గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఏవైనా ఇబ్బందులు ఉన్న సమయంలో గ్రామ రెవెన్యూ సహాయకులు,గ్రామ రెవెన్యూ అధికారి,తహశీల్దారు కు తెలియచేయాలని వివరించారు. ముఖ్యంగా పాత మిద్దెల యందు, కరెంట్ తీగల కు దగ్గర ఉండకూడదని తెలియ చేశారు.


పెడబల్లి ప్రాజెక్టును సందర్శించిన తహసీల్దార్ దేవేంద్ర నాయక్

# సోలార్ వద్దు.. వ్యవసాయం ముద్దు...

### సాగులో ఉన్న ప్రతి రైతుకి పట్టా మంజూరు చేయాలి.. తాటిమానుగుంత వాసుల నిరసన..

**నంబులపూలకుంట, అక్టోబర్ 22:** వ్యవసాయ భూముల్లో సోలార్ ప్లాంటు ఏర్పాటు చేయవద్దని తాటిమానుగుంత వాసులు అన్నారు. సాగులో ఉన్న ప్రతి రైతుకి పట్టా మంజూరు చేయాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తాటిమానుగుంత వాసులు తహశీల్దార్ దేవేంద్ర నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా భూములను సాగుచేసుకుంటున్నామని ఎన్నో సార్లు అర్జీలు ఇచ్చిన పట్టాలు ఇవ్వలేదని, అదే విధంగా ఈమధ్య కాలంలో వెలిచెలమల ధనియనిచెరువు వంకమద్ది గ్రామాలలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కి భూములు సేకరిస్తున్నారని సోలార్ వస్తె మా పరిస్థితి ఏంటని తమ కుటుంబాలు వ్యవసాయం, పశువులు మేపుకొంటూ జీవనం సాగిస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ తమ ప్రాంతాల్లో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయనీయ


తహసిల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న తాటిమానుగుంత వాసులు

కుండా అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదల్ల ఓరాజేష్, నరసింహులు, నాగరాజు, వెంకటయ్య, లక్ష్మయ్య, శివయ్య చిన్ననరసయ్య, ఎర్రయ్య, ఆంజనేయులు, వేమయ్య, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీవో కార్యాలయం ద్వారం ముందు భోజనం తింటూ నిరసన తెలుపుతున్న సర్పంచులు

## బిల్లులు చెల్లించాలని సర్పంచుల నిరసన

**అగళి, అక్టోబర్ 22 :** మండలంలోని సర్పంచులు పంచాయితీలో చేపట్టిన పనులకు సంబంధించిన బకాయి బిల్లులను చెల్లించాలని బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముఖ్య ద్వారం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాలుగా అప్పులు చేసి మరీ పంచాయితీలకు సంబంధించిన పనులు చేపట్టామని వడ్డీలు కట్టలేక సతమతమవుతున్న తరుణంలో ప్రస్తుతం ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసిందని ఆ నిధులను వెంటనే చెల్లించాలని ఎంపీడీవోను పలుమార్లు సర్పంచులందరూ నెల రోజులుగాఅడుగుతున్నా కాలయాపన చేస్తున్నారని అన్నారు. దీంతో బుధవారం ఉదయం నుంచి ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి మధ్యాహ్నం హోటల్ నుంచి భోజనాలు తెప్పించుకొని ద్వారం ముందే కూర్చుని భోజనం తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీవో తమ సమస్యలను పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి కదలబోమని రాత్రి ఏడు గంటల వరకు సర్పంచులు భీష్మించుకుని కూర్చున్నారు.

## కార్తీక మాసం పూజలు ప్రారంభం

**అమరాపురం, అక్టోబర్ 22:** అమరాపురంలో శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాలలో కార్తీక మాస మహోత్సవం అతి వైభవంగా బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రారంభమైనది. . శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయములో అర్చకులు శ్రీనిధి బట్టర్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అర్చకులు శ్రీ హరీష్ బట్టర్, శ్రీ నరేష్ బట్టర్ వారిచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడును తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆర్య వైశ్య సంఘం వారిచే. డిసెంబర్ 3 తేదీ బుధవారం శివ దీపోత్సవం, డిసెంబర్ 5వ తేదీ శుక్రవారం విష్ణు దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.



శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూలతో అలంకరణ
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి పూలతో అలంకరణ

# రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

### చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని సర్పంచుల డిమాండ్.. పనులు చేసాం, బిల్లులు ఇవ్వండి సర్పంచ్ ముద్దరాజు.. సమావేశం నుంచి సర్పంచులు వాకౌట్..

**అగళి, అక్టోబర్ 22 :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు భవనంలో బుధవారం ఎంపీపీ రేణుక కామరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల సర్వ సభ్యుల సమావేశం రసాభాసగా జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సర్పంచులు తాము గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని సర్పంచులు డిమాండ్ చేశారు. సమావేశం ప్రారంభం కాగానే తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని సర్పంచులు పట్టుబాట్టారు. ప్రస్తుతం చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తామని పంచాయతీ కార్యదర్శులతో రికార్డు చేయించుకోవాలని ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ తెలుపగా సంవత్సరం కాలనుండి తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని మొత్తం బిల్లులు చెల్లించాలని సర్పంచ్ ముద్దరాజు డిమాండ్ చేశారు. దీంతో జడ్పీటీసీ ఉమేష్, సింగల్ విండో అధ్యక్షులు స్పందిస్తూ సర్పంచ్ లు చేసిన పనులను తనిఖీ చేసి బిల్లులు అందించమని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు ఆదేశించారని తెలుపగా చేసిన పనులకే కదా బిల్లులు అడిగామని సర్పంచులు ముద్దరాజు అన్నారు. ప్రభుత్వం పంచాయతీ ఖాతాలోకి నిధులు జమ చేసిందని


బిల్లులు చెల్లించాలని ఎంపీడీవోను అడుగుతున్న సర్పంచ్ ముద్దరాజు

జమకాకపోయిఉంటే తాము బిల్లులు అడిగేవారు కామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2014-19 వరకు మీరు చేసిన పనులకు వైకాపా ప్రభుత్వంలో బిల్లులు చెల్లించలేదనే విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు. అనంతరం సమావేశం నుంచి సర్పంచ్ లు వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు. అనంతరం సమావేశం సజావుగా సాగింది ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారులు చేపట్టిన అభివృద్ధి పనుల అంశాలను చదివి వినిపించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ మండలంలో ఎనిమిది మినీ అంగన్వాడి కేంద్రాలను అప్గ్రేడ్ చేసి ప్రధాన అంగన్వాడి కేంద్రాలుగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అలాగే ఖాళీగా ఉన్న నాలుగు సెంటర్ల హెల్పర్ల పోస్టులకు రెండు అంగన్వాడి కార్యకర్తల పోస్టులకు ప్రతిపాదనలు పంపామన్నారు. వైద్య శాఖ నుంచి మలేరియా సబ్ యూనిట్ అధికారి సెమీవుల్లా మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికీ వాటర్ వర్కుల ద్వారా వచ్చే నీటినే తాగుతున్నారని లీకేజ్ పైపుల ద్వారా వచ్చే నీటిని త్రాగకూడదని సూచించారు పైప్లైన్ లీకేజీ లేకుండా చూడాలని పంచాయతీ అధికారులకు తెలిపారు పైప్ లైన్ లీకేజీ నీటిని తాగడం


మాట్లాడుతున్న ఏపీవో మంజునాథ్

ద్వారా కలరా మలేరియా టైఫాయిడ్ లాంటి జ్వరాలు సంభవిస్తాయని తెలిపారు. డ్రైనేజీలు లేకుండా అపరిశుభ్రమైన నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు అలాగే వర్షపు నీరు కూడా నిల్వ ఉంచకూడదు అని అన్నారు. నిలువ ఉన్న నీటిలో లార్వాలు అనగా దోమల పిల్లలు అభివృద్ధి చెంది వాటి బెడద ఎక్కువ అవుతుందన్నారు. వాటి నివారణ కోసం అప్పుడప్పుడు ఫాగింగ్ చేయాలని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మంజునాథ్ మాట్లాడుతూ మండలంలోని ప్రతికూలి ఈ కేవైసీ చేయించు కోవాలని ఈ కేవైసీ చేయించుకోకపోతే కూలికార్డులు రద్దు అవుతాయి అన్నారు. చేపట్టిన పనుల వివరాలను తెలియజేశారు. తాసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో 10470 కుటుంబాలకు తగా రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. ప్రభుత్వ ఇంటి నిర్మాణం కోసం ఇంటి పట్టాలు 2049 మందికి గాను 1436 ఇంటి పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అన్నారు ఇంకనూ అవసరం ఉన్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే ఇంటి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తదితర అధికారులు శాఖల వారిగా చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,తహసిల్దార్ సుబ్బారావు, ఎంఈఓ కృష్ణమూర్తి రాజు, డాక్టర్ శివానంద,ఏపీవో మంజునాథ్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ విజయ్ కుమార్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు తదితర శాఖల అధికారులు ఎంపీపీ రేణుక కామరాజ్ జడ్పిటిసి ఉమేష్ సింగల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి సభ్యులు వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు ఎంపిటిసి లు నాగరాజు రంగమ్మ నింగమ్మ సర్పంచులు ముద్దరాజు,లక్ష్మమ్మ హనుమంత్రాయప్ప, రామకృష్ణప్ప, మధు, బసవరాజు,సరస్వతి వెంకటస్వామి, శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్ ఫణి కుమార్ సురేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు


జడ్పీటీసీ ఉమేష్‌తో మాట్లాడుతున్న సర్పంచ్ ముద్దరాజు



వడ్డే మంజునాథ్ కుటుంబాన్ని పరామర్శించిన తిక్కారెడ్డి

# మంజునాథ్ కుటుంబానికి అండగా ఉంటాం

## టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి..

**కోసిగి, అక్టోబర్ 22 :**
కోసిగి మండలం పరిధిలోని సాతనూరు గ్రామానికి చెందిన తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు వడ్డే మంజునాథ్ కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటాం అని అన్నారు. 15 రోజులు క్రితం వడ్డే మంజునాథ్ తల్లి లక్ష్మిదేవి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి బుదవారం నాడు సాతనూరు గ్రామానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు బాపురం సుధీర్ రెడ్డి, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి,వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్ శేట్టి, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, సీనియర్ నాయకులు కోండగేని వీరారెడ్డి,నాడిగేని వీరారెడ్డి,పంపాపతి,జంపాపురం క్రిష్ణా రెడ్డి, భూంపల్లి నరసింహులు, పల్లేపాడు చంద్ర, కందుకూరు రామన్న గౌడ్,నరసింహ రెడ్డి,యం పి టి సి సభ్యులు రాజు,కోట్టల దేవన్న,చింతకుంట అంపయ్య, ఆర్లబండ రామాంజనేయులు,సాతునూరు ఉలిగయ్య,బెళగల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రామయ్య,ఈడిగ భీమయ్య, రాజశేఖర్ రెడ్డి, సల్మాన్ రాజు,ఉసేని, అంపయ్య,చిర్తనగల్ నరసప్ప,భూంపల్లి నీలకంఠ, రామకృష్ణ,పర్సాని హనుమంతు,దాదా ఉసేని,మారేష్,దావీదు, కామన్ దోడ్డి హనుమంతు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల ఈకేవైసీ నమోదు త్వరితగతిన పూర్తి చేయండి

## ఏపీవో చంద్రశేఖర్..

**పెద్దకడబూరు, అక్టోబర్ 22 :**
ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉన్న కూలీలందరి ఈకేవైసీ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీవో చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో మొత్తం 19,666 మంది కూలీలు ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 11,646 మంది కూలీల ఈకేవైసీ నమోదు చేయడం జరిగిందన్నారు. ఈకేవైసీ నమోదు 60 శాతం పూర్తయిందని తెలిపారు. ఉపాధి సిబ్బంది 100 శాతం ఈకేవైసీ పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం సీఆర్డీ కమీషనర్ సణ్ముఖ్ ఉపాధి సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి కూలీల ఈకేవైసీ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభావతి దేవి, ఈసీ ఖాదర్ బాషా, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



ఈకేవైసీ నమోదుపై మాట్లాడుతున్న ఏపీవో చంద్రశేఖర్



సీఆర్డీ కమీషనర్ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఉపాధి సిబ్బంది

# వాడివేడిగా కోసిగి మండల సర్వసభ్య సమావేశం

**కోసిగి, అక్టోబర్ 22 :**
ప్రజా సమస్యలపై ప్రతి మూడునెలలు కొక సారి జరిగే మండల సర్వసభ్య సమావేశం బుధవారం నాడు కోసిగిలో వాడి వేడిగా జరిగింది. మండల అధ్యక్షుడు లవకుశ ఈ రన్న అధ్యక్షత న ఎంపిడిఓ ఈ శ్వరయ్య ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకం కు సంబంధించి ఏపిఓ కాలీక్ భాష మాట్లాడుతూ వలసల నివారణకుఆయా గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు కూడా కృషి చేయాలన్నారు.ఉన్న ఊరిలోనే ఉపాధిహామీ పనులు కల్పించినప్పటి వలసలు ఆగడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహ న కలిగి ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకునే విదంగా ప్రజలను చైతన్య వంతులు చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాగే విద్యా శాఖ కు సంబంధించి మండల విద్యాశాఖ అధికారి బాలయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన డిఎస్సి లో కొత్తగా ఎంపికైన ఉపాద్యాయులను రాష్టంలో ఎక్కడ లేనివిదంగా కర్నూలు జిల్లాకు కేటాయిస్తే అందులో 255 మంది ఉపాద్యాయులను కోసిగి మండలంకు కేటాయించడం జరిగిందని బాలయ్య తెలిపారు.ప్రస్తుతం కోసిగి మండలంలో ఉపాద్యాయుల కొరత లేదని పిల్లలు తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి చదువు కుంటున్న విద్యార్థినీ, విద్యార్థులను, వలసకు తీసుకెళ్లారాదని ,చదువుతున్న పాఠశాలలో 75 శాతం హాజరు ఉండాలని , అలాంటి విద్యార్థుల కె తల్లికి వందనం పథకం వర్తిస్తుందని తెలిపారు. వలసలు వెళ్లే తల్లిదండ్రులు తమ పిల్లలను వలసలకు తీసుకెళ్లారాదని సూచించారు.ఇంకా ఐసీడీఎస్, తాగునీరు, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖ, హౌసింగ్ తదితర శాఖపై సమీక్షా నిర్వహించారు సమావేశం కు వచ్చిన సర్పంచ్ లు తమకు జీతాలు మంజూరు చేయాలని పలు గ్రామాల సర్పంచ్ లు ఎంపిడిఓ ఈ శ్వరయ్య కు విజ్ఞప్తి చేశారు.తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ వలసల నివారణపై అందరూ దృష్టి సారించి వలసల నివారణకు కృషి చేయాలన్నారు.ఇందులో మార్కెట్ యార్డ్ ఛైర్మెన్, చింతల గెని నర్సారెడ్డి, ఆర్లబండ సొసైటీ అధ్యక్షుడు అయ్యన్న, వ్యవసాయ అధికారి వరప్రసాద్, అన్ని శాఖల అధికారులు, సర్పంచులుఎంపిటిసిలు, తదితరులు హాజరైయ్యారు.



కోసిగి మండల సర్వ సభ్య సమావేశం దృశ్యం

# ఉపాధి కోసం కూలీల వలసబాట..

## పిల్లాపాపలతో రాయచూరుకు వలస..

**పెద్దకడబూరు, అక్టోబర్ 22 :**
గ్రామాల్లో ఉపాధి కరువై పొట్ట కూటి కోసం కూలీలు వలసబాట పట్టారు. బుధవారం పెద్దకడబూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 20 కుటుంబాల కూలీలు పిల్లా పాపలతో కర్నాటకలోని రాయచూరు జిల్లా గబ్బూరు మండలం హనుమాపురం గ్రామ శివారుల్లో పత్తి పంట తీయడానికి వలస వెళ్లారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు గ్రామంలో సాగు చేసిన పత్తి పంట పూర్తిగా దెబ్బతిని పోవడంతో కూలీలకు పనులు కరువైయ్యాయి. భారీ వర్షాల పత్తి పంట తెగులు సోకి పూర్తిగా దెబ్బతిని పోవడంతో గ్రామంలో ఉపాధి లేకుండా పోయింది. దీంతో కూలీలు తమ ఇళ్లలోని పిల్లలను సైతం వెంటబెట్టుకొని రాయచూరు పరిసర ప్రాంతాల్లో కేజీల పత్తి తీయడానికి వెళ్లారు. పాఠశాలల్లో చదివే పిల్లలను ఇంటి వద్ద చూసుకొనే వారు లేకపోవడంతో తల్లిదండ్రులు తమ వెంటే తీసుకెళ్లారు. సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి పనులు అమలు చేయకపోతే వలసల ప్రభావంతో గ్రామాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.



కూలీలను సాగనంపుతున్న బంధువులు



రాయచూరుకు వలస వెళుతున్న కూలీలు

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

## ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ కుమారి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 22 :**
బాలికలు అన్ని రంగాలలో రాణించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి, ఎంఎల్హెచ్ పి నిర్మల, ఏఎన్ఎం గోవర్ధనమ్మ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలురతో సమానంగా బాలికలు చదువుతోపాటు అన్ని రంగాలలోను ముందుండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ ఇళ్లలో బాలురతో సమానంగా బాలికలను చూడాలని కోరారు. బాలికల హక్కుల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని హితవు పలికారు. ఆరోగ్యం పట్ల బాలికలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండే వరకు బాలికలకు వివాహం చేయకూడదని తల్లిదండ్రులను కోరారు. అన్ని విషయాల్లో బాలికలకు ఐసీడీఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అనిత, శారద, పద్మావతి, ఆశావర్కర్లు, అంగన్వాడీ ఆయాలు, అధిక సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.



బాలికల హక్కులను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



అంతర్జాతీయ బాలికా దినోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి, ఎంఎల్హెచ్ పి నిర్మల

# ఓట్ల చోరీతోనే మూడవసారి గద్దెనెక్కిన మోదీ

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనందరాజు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 22 :**
దేశంలో ఓట్ల చోరీతోనే మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోదీ గద్దెనెక్కారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు విమర్శించారు. బుధవారం పెద్దకడబూరు గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఓట్ల చోరీని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు ఆధ్వర్యంలో జరిగింది. సంతకాల సేకరణ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆనందరాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీకి పాల్పడి మూడవసారి గద్దెనెక్కారని ఆరోపించారు. మోదీ 12 ఏళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఒరిగిందేమీ లేదన్నారు. యూపీఏ పాలనలోనే పేదలకు మేలు జరిగిందని గుర్తు చేశారు. మోదీ పాలన మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఇండియా కూటమిని బలపరచాలని, అలాగైతేనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బారుసబ్బు అంజినయ్య, నాసిర్, జైపాల్, యేసురాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు



సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# శ్రీ మఠంలో బలిపాడ్యమి వేడుకలు

## మహా అభిషేకం ..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 22:**
ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో బలిపాడ్యమి సందర్భంగా, శ్రీ మఠం, మంత్రాలయంలో శ్రీ బ్రహ్మ కరార్చిత శ్రీ మూల రామదేవులకు , ఇతర సంస్థాన విగ్రహాలకు శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ మహా అభిషేకం చేశారు. మహా అభిషేకం తర్వాత, శ్రీ మూల రామదేవులకు, శ్రీ దిగ్విజయ రామదేవులకు, శ్రీ జయరామదేవులకు పవిత్ర గంధ లేపనం (గంధపు పూత) నిర్వహించారు. తరువాత సంస్థాన పూజ నిర్వహించారు. మహా అభిషేకం అరుదైన అత్యంత ముఖ్యమైన ఆచారం, ఇది సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే ఆచరిస్తారు. శ్రీరామ నవమి సమయంలో ఒకసారి బలిపాడ్యమి శుభదినాన మరోసారి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ స్వామీజీ ఆశీస్సులు పొందారు.



మూలరాములకు అభిషేకం చేస్తున్న పీఠాధిపతి





పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందించిన దృశ్యం

# హొంశాఖ మంత్రి అమిత్ షా జన్మదిన వేడుకలు

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 22:**
కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మిగనూరు పట్టణంలో అనాధ పిల్లలకు బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ బుక్స్, పెన్నులు, పండ్లు పాలు అందజేశారు. కేంద్ర హొం శాఖ మంత్రి అమిత్ షా గారి జన్మదినం పురస్కరించుకొని బిజెపి నాయకులు పట్టణంలోని ఎస్బిహెచ్ కాలనీలో గల పూలే అంబేద్కర్ ఆశ్రమంలో అనాధ పిల్లలకు పుస్తకాలు సామాగ్రి ,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మ నిర్భార్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ మూడుసార్లు అధికారం లోకి రావడానికి అమిత్ షా ఎంతో కృషి చేశారన్నారు. ప్రధాని మోదీ కి అమిత్ షా ఎంతో నమ్మిన బంటుగా ఉన్నారన్నారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి మీరు మంచి చదువులు చదువుకోవాలని మీకు ఎంతో మంచి భవిష్యత్తు ఉంటుందని మీకు ఏదైనా సమస్య వస్తే నన్ను సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర చరణ్, ఎమ్మిగనూరు మండలం ప్రధాన కార్యదర్శి కురువ బడేసాబ్, నందవరం ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కల్లెల శివ , నందవరం ఆదిఆంధ్ర స్కూల్ చైర్మన్ శివ ,మైనార్టీ నాయకులు సుభాన్ భాష, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ 29వ వార్డు ఇంచార్జ్ గాజుల సురేంద్ర సురేంద్ర , బిజెపి మహిళా మోర్చా నాయకులు పద్మావతి , కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12వ పీఆర్సీ ఛైర్మన్‌ను నియమించాలి

## యుటిఎఫ్ డిమాండ్ ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 22 :**
12వ పీఆర్సీ చైర్మన్ ను తక్షణమే నియమించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కౌలన్న, మండల అధ్యక్షులు ప్రశాంత్ భూపాల్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పెద్దకడబూరు మండలంలో డీఎస్సీ - 2025 ఉపాధ్యాయులను సభ్యులుగా చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మూడు డీఏలను చెల్లించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చంద్రపాల్, అశోక్, నాగరాజు, వీరేష్, హుసేనప్ప, రుక్మాందగుడు పాల్గొన్నారు.



యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

# తుఫాను సహాయక చర్యల్లో పాల్గొనండి

## టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్..

**నెల్లూరు,అక్టోబర్ 22:**
నెల్లూరు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు, రైతులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆందోళన వ్యక్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తక్షణమే ప్రజల మధ్యకు వెళ్లి, సహాయక,పునరావాసచర్యల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. వర్షాల వల్ల ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. వర్షాల కారణంగా ఇళ్లల్లో నీరు చేరిన కుటుంబాలకు ఆహారం త్రాగునీరు మందులు వంటి అవసరమైన సహాయాలను అందించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.వృద్ధులు గర్భిణీలు, చిన్నపిల్లలు వంటి బలహీనవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా టీడీపీ ఎప్పుడూ వారి పక్కనే ఉంటుందని ప్రజల సమస్యలను తమ సమస్యలలా భావిస్తామని అన్నారు.ఇది మన బాధ్యత మాత్రమే కాదు మానవతా ధర్మం కూడా అని అన్నారు. ప్రతి నాయకుడు,కార్యకర్త తన ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి అవసరమైన సహాయక చర్యలు అందించాలి అని అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు.



# ఓటరు జాబితాపై సమగ్ర విచారణ జరపాలి

## ఉపఎన్నికల నమోదు అధికారి ఉదయ భాస్కర్ రాజుకు వినతి పత్రం.. పుట్టాయపల్లె సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి..

**బద్వేల్ అక్టోబర్ 22:**
బద్వేల్ మండలం పుట్టాయపల్లి గ్రామంలోని స్థానిక సచివాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ఉపఎన్నికల నమోదు అధికారి ఉదయ భాస్కర్ రాజు సమక్షంలో నకిలీ ఓట్లపై విచారణ జరిగింది , ఈ సందర్భంగా పుట్టాయపల్లె సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి మాట్లాడుతూ ఆ గ్రామ ప్రజల సూచన మేరకు ఈరోజు ఊరులో దండోరా వేయించి గ్రామసభ కార్యక్రమంలో మేము పాల్గొనడం జరిగిందని కొంతమంది స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్రమ మార్గంలో ఎలాగైనా గెలవాలని రాజకీయ ఉద్దేశంతో కొందరు వారి స్వార్థ పరులు పన్నిన కుట్రలో భాగంగా ఇక్కడ స్థిర నివాసం లేని పక్క మండలాలు మరియు పక్క నియోజకవర్గంలో స్థిర నివాసం ఉండే వారి బంధువుల ఓట్లను చట్టంలోని లొసుకులు ఆధారంగా మా గ్రామ పంచాయతీ జాబితాలో చేర్చి రాజకీయ లబ్ధి పొందాలని ఉన్నారని మాకు పూర్తిగా అవగతం అవుతుందన్నారు గతంలో కూడా 2009లో ఇలానే ప్రయత్నం చేసి ఆ రెండు గ్రామాలలో గొడవలకు కారణమయ్యారు అప్పుడు మా గ్రామస్తులపై బద్వేల్ రూలర్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారని ఇక్కడ స్థిర నివాసం లేని ఇలాంటి వారి అభ్యర్థనను ఆమోదించిన ఎడల మా గ్రామ పంచాయతీలలో


వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్ జయరామిరెడ్డి, నేతలు

చాలా సమస్యలు కావడమే కాకుండా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. కావున అలాంటి గొడవలకు ఇబ్బంది లేకుండా ఓటర్ జాబితాలో చేర్చాలని ఉప ఎన్నికల అధికారి దృష్టికి తెచ్చామని దీనిపై వారు సమగ్ర విచారణ చేసి నకిలీ ఓటర్లను తొలగించాలని గ్రామంలో శాంతిభద్రతలకు అవకాశం కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పెద్ద పోలిరెడ్డి, బద్వేల్ జెడ్పిటిసి చిన్న పోలిరెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ బీరం పెంచల్ రెడ్డి, పాల్గొన్నారు.


ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఏపీఓ లక్ష్మీనారాయణ

## ఉపాధి కూలీల ఈకేవైసీ పూర్తి చేయించండి

**ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ,,**

**దువ్వూరు, అక్టోబర్ 22:**
దువ్వూరు ఎంపీడీవో కార్యాలయంలోని బుధవారం ఎంపీడీవో సభ భవనంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామి సిబ్బందితో ఏపీవో లక్ష్మీనారాయణసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఒక్కరికి ఈకేవైసీ పూర్తి చేయించాలని సిబ్బందికి తెలిపారు. అలాగే వేసవి కాలానికి ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. సామాజిక తనకి కి ప్రతి ఒక్కరూ రికార్డులతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

**విద్యాశాఖ ఉన్నతాధికారి షంషుద్దీన్ ..**

**ముద్దనూరు అక్టోబర్ 22**
రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అక్టోబర్ 23 (నేడు)పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారి షంషుద్దీన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో



ప్రభుత్వ, ప్రభుత్వహేతర, అంగన్వాడి పాఠశాలల ఏ తరహా విద్యాలయాలు నేడు నిర్వహించకూడదని తెలిపారు. ఏ విద్యాలయాలైన నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకొనబడుతుందని పేర్కొన్నారు. అయితే మండల విద్యాశాఖ అధికారులు గాని, ప్రధాన ఉపాధ్యాయులు కానీ, పత్రిక మూలకంగా విద్యార్థులకు కానీ తెలియపరచకపోవడం శోచనీయం.

# వెటర్నరీ డాక్టర్‌పై తూతూ మంత్రంగా విచారణ

## విధులకు హాజరు కాని వెటర్నరీ డాక్టర్‌కు జిల్లా అధికారుల మద్దతు.. విచారణపై ప్రజా సంఘాల మండిపాటు .

**బద్వేల్, అక్టోబర్ 22:**
బద్వేల్ మండలంలో విధుల పట్ల అలసత్వం వహిస్తున్న వెటర్నరీ డాక్టర్లపై పశు వైద్యశాలల జాయింట్ డైరెక్టర్ తూతూ మంత్రంగా విచారణ జరిపారని అఖిలభారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ ప్రజా సంఘాల నాయకులుపేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ బద్వేల్ మండలంలోని చెన్నకేశం పల్లె వెటర్నరీ డాక్టర్ లక్ష్మీనరసయ్య తిరువెంగళాపురం వెటర్నరీ డాక్టర్ పవన్ కుమార్ లు సిబ్బంది విధులకు సక్రమంగా రాకుండా పశు వైద్యశాల తెరవకుండా వస్తే మధ్యాహ్నం వరకే ఉంటూ మధ్యాహ్నం నుండి అందుబాటులో లేని వెటర్నరీ డాక్టర్లు సిబ్బందిని విధుల నుండి తొలగించాలని యువజన సంఘాలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసనలు చేసి జిల్లా అధికారులకు గ్రామస్తులు ఇచ్చిన వినతి పత్రాలతో సహా ఆధారాలతో ఇస్తే పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ చర్యలు తీసుకోవాల్సిన వెటర్నరీ డాక్టర్లను తమ కార్యాలయానికి పిలిపించుకొని తూతూ మంత్రంగా విచారణ చేసి చెన్నకేశం పల్లె గ్రామానికి వచ్చి కొంతమందితో సార్ మంచివాడు బాగా పని చేస్తాడు అని చెప్పి వాళ్ళు తప్పుగా రాసినారు అని చెప్పి మా మీద బురద చల్లడం జరిగింది. నాలుగు నెలలుగా విధుల్లో లేరు పశువైద్యశాల తెరవడం లేదు ఎప్పుడో ఒకసారి చుట్టం సూపుగా వచ్చిమధ్యాహ్నం వరకే ఉంటున్నారు వెటర్నరీ డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల వందల కొద్ది మూగజీవాలు చనిపోయాయని గ్రామస్తులు రాతపూర్వకంగా తెలియజేశారని మేము జిల్లా అధికారులకు



మాట్లాడుతున్న ఎఐవైఎఫ్ నాయకులు

వినతిపత్రం ఇస్తే దానిని తప్పుడు వార్త గా చిత్రీకరించడం సిగ్గుచేటు అని వారన్నారు . తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మూగజీవాల చావుకు కారణమైన వెటర్నరీ డాక్టర్లపై వారికి మద్దతుగా నిలిచిన జాయింట్ డైరెక్టర్ పై చర్యలు తీసుకోవాలని వారుడిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై నిరంతరం పని చేసే మాపై ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదని అన్నారు.తక్షణమే విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వెటర్నరీ డాక్టర్లను సమగ్ర విచారణ చేసి విధులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు నారాయణ కేశవ శ్రీను నారాయణఏఐవైఎఫ్ ఏరియా నాయకులు రామకృష్ణ, బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం, భరత్ లు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



టీచర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

## ఎస్జీఎఫ్ఐ బద్వేలు డివిజన్ జట్ల ఎంపిక

**బద్వేల్ అక్టోబర్ 22:**
స్థానిక నారాయణమ్మ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజి, బిజవేముల వీరారెడ్డి విద్యాసంస్థలు క్రీడా ప్రాంగణం, ఇండోర్ స్టేడియంలలో బద్వేలు డివిజన్‌లోని మైదుకూరు,బద్వేలు నియోజకవర్గాలలోని 12 మండలాల అన్ని యాజమాన్యాల పాఠశాలలలోని 14, 17 సంవత్సరాల లోపు బాలబాలికల కు డివిజన్ జట్లకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికైన జట్ల క్రీడాకారులు జిల్లా జట్ల ఎంపికలకు అర్హులౌతారు వాలీబాల్,కబడ్డి,బ్యాడ్మింటన్,యోగా,చెస్ క్రీడాంశాల జట్ల ఎంపికలను పారదర్శకంగా నిర్వహించారుఈ పోటీల్లో 65 మంది వ్యాయామ ఉపాధ్యాయులు,850 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**నూతన వ్యాయామ విద్యా ఉపాధ్యాయులకు సన్మానం ..**
మెగా డిఎస్సీ 2025 ద్వారా ఎంపికైన 12మండలాలు బద్వేలు డివిజన్ లో విధులలో నూతనంగా చేరిన వారికి మేధా విద్యాసంస్థలు, డిఫెన్స్ అకాడెమి చైర్మెన్ నర్సింహులు, వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం నాయకులు కావేటి.రమేష్ యాదవ్ లు సంయుక్త ఆధ్వర్యంలో సన్మానము, అందరికీ విజిల్స్ బహూకరించి వ్యాయామ విద్యా కుటుంబం లోనికి స్వాగతించారు. బద్వేలు మండలం ఎం.ఇ.ఒ డి.ప్రమీల, డివిజనల్ ఎస్జీఎఫ్ కోఆర్డినేటర్ ఓబయ్య, నిర్వాహక బాధ్యులు కావేటి.రమేష్ యాదవ్, బాలయ్య, సుబ్బారావు, వెంకటసుబ్బయ్య, జిలానీ బాషా, రామ్ నాయక్, గుర్రయ్య, కొండయ్య, వెంకట రమణ, జయరామ్ నాయక్, హసీనా, ప్రశాంతి, ఫాతిమా, ప్రతాప్, ఓబులేసుయాదవ్ , వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బద్వేల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన పాలకవర్గం ఎంపిక

**బద్వేల్, అక్టోబర్ 22:**
బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో జిల్లాఎన్నికల అధికారి జే రాధాకృష్ణ, సహాయ ఎన్నికల అధికారి ఎన్ నగేష్ మరియు జిల్లా కార్యవర్గం సమక్షంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది, అధ్యక్షులుగా ఎద్దుల రామసుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శిగా కత్తి బ్రహ్మయ్య కోశాధికారిగా గంగన్న గౌరవ సలహాదారుగా గడి పుల్లంరాజు , ఎస్ ధనుంజయ్ రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంజికుంట పుల్లయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీగా సింగ సాని రవీంద్రనాథ్ ఉపాధ్యక్షులుగా చెప్పలి వెంకటేశ్వర్లు ఆనందరావు లక్ష్మిరెడ్డి ప్రసాద్ రామసుబ్బయ్య ఎస్ఎస్ రాణి రాఘవరెడ్డి ముల్లపాటి పిచ్చయ్య సంయుక్త కార్యదర్శులుగా చెన్నా రాయుడు వాక రామయ్య హేమలత గ్రేసెస్ లక్ష్మీ నరసయ్య తిమ్మయ్య జమాలుద్దీన్ ఉప కోశాధికారిగా శ్రీరాములు ఈసీ మెంబర్లుగా బాల ఓబులయ్య సరస్వతమ్మ సుబ్బరాయుడు ఎన్నికయ్యారు అనంతరం జిల్లా కార్యవర్గాన్ని బద్వేల్ యూనిట్ వారు ఘనంగా సత్కరించారు గతంలో చేసిన సేవలకు కార్యక్రమాలే కాకుండా మరిన్ని సేవలు కార్యక్రమాలు చేసి ముందుకు వెళ్లాలని కార్యవర్గానికి తెలిపారు కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన పాలకవర్గం సభ్యులు

## మూడు చోట్ల ఆధార్ నమోదు కేంద్రాలు

**ఎంపీడీవో రాధాకృష్ణ వేణి .**

**ముద్దనూరు, అక్టోబర్ 22:**
మండల పరిధిలోని మూడు సచివాలయలలో కేంద్రాలలో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో రాధాకృష్ణ వేణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మేజర్ పంచాయతీలో ఒకటి, ఉప్పులూరు సచివాలయంలో గత కొన్ని రోజులుగా ఆగిపోయిన ఆధార్ నమోదుకేంద్రాన్ని మళ్లీ ప్రారంభిస్తున్నట్లు, యామవరం సచివాలయంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు వారికి అనుకూలంగా ఉన్న సచివాలయాల్లో ఆధార్ నమోదును చేయించుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సుఖప్రసవాలపై గర్భిణులకు అవగాహన

**తనకల్లు, అక్టోబర్ 22:**
తనకల్లు మండలం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గేమే నాయక్ తండా ఆర్‌డిటి స్కూల్‌లో సురక్షిత సుఖ ప్రసవాలపై గర్భవతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య సిబ్బంది మండల ఆరోగ్య విస్తరణ అధికారి వెంకట రమణ మాట్లాడుతూ బిడ్డకు జన్మనిస్తూ ఏ తల్లీ మరణించకూడదని, ఏ శిశువు మరణించడానికి జన్మించకూడదనే నినాదంతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. గర్భవతులుగా నమోదు చేసుకున్నటువంటి ప్రతి ఒక్కరు ఆసుపత్రుల యందు కచ్చితంగా ప్రసవం కావాలని తెలియజేశారు. ఆసుపత్రి యందు ప్రసవించడం వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని వారికి కావాల్సిన అత్యవసర సేవలు అందించి వారిని పూర్తి సంరక్షకులుగా పరిచర్యలు


సుఖప్రసవాలపై గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అందించడం జరుగుతుందని సరైన సమయంలో ఆరోగ్య పరీక్షలు వైద్య చికిత్సను అందించడం జరుగుతుందని తద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలియజేశారు. ప్రస్తుతము గర్భవతులకు సంబంధించి అనేక సేవలు ఉచితంగా అందుబాటులో కలవన్నారు.వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని సంరక్షణ తో పాటు సుఖ ప్రసవాలు జరిగేటట్లు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాంతమ్మ , వైద్య ఆరోగ్య సిబ్బంది, సూపర్ వైజర్స్ వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి ,శాంతమ్మ, హెల్త్ అసిస్టెంట్లు ముసలరెడ్డి , మోహన్ రెడ్డి ,ఏఎన్ఎం కవిత,ఎం ఎల్ హెచ్ పి ,గణేష్ ,అంగనవాడి సి.డి.పి.వో. వెంకట లక్ష్మమ్మ, అంగన్వాడి సూపర్వైజర్లు లక్ష్మీదేవి, జయమ్మ ,అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది, కిషోర్ బాలికలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


మొక్కలు అందిస్తున్న చెన్నకేశవ

## రెవిన్యూ కార్యాలయానికి మొక్కలు బహుకరణ

**అభినందనలు తెలిపిన తహసీల్దార్ షేక్షావలి..**

**రోళ్ల, అక్టోబర్ 22 :**
తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటడానికి తనవంతు గా మల్లినమడుగు గ్రామ నివాసి చెన్నకేశవ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలనే మంచి మనసుతో చెట్లను బుధవారం బహుకరించారు. రెవిన్యూ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటడానికి ఆస్కారం ఉందన్న విషయాన్ని గ్రహించిన చెన్నకేశవ తహశీల్దారు యస్ షేక్షావలి ఆధ్వర్యంలో చెట్లను కార్యాలయానికి అందించారు. ఈసందర్భంగా తహసీల్దార్ అతనిని అభినందించారు.


ఆలమూరు చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీత

# లక్ష్మీ నాయుడు కుటుంబానికి భారీ ఆర్థిక సహాయం

## ప్రభుత్వం తరఫున అందజేత.. మంత్రి నారాయణ.. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ..

**నెల్లూరు, అక్టోబర్ 22:**
నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గంలో గుడ్లూరు మండలంలో ఇటీవల జరిగిన దుర్ఘటనలో బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలబడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, బాధిత కుటుంబానికి భూ సహాయంతో పాటు భారీ ఆర్థిక సాయాన్ని బుధవారం నాడు అందజేశారు. నెల్లూరులోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రివర్యులు పి నారాయణ, నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా మృతుడు తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు భార్య సుజాతకు చెక్ ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

**ముఖ్యమంత్రి సత్వర స్పందన, భారీ సహాయం..**
గుడ్లూరు ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా స్పందించింది. హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, మున్సిపల్ శాఖా మాత్యులు పి. నారాయణ, ఎమ్మెల్యే బి. శ్రీనివాస్ సభ్యులుగా ఉన్న కమిటీ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా సీఎం గారు మంగళవారం నాడు ?23 లక్షల ఆర్థిక సహాయం,10 ఎకరాల భూమిని ప్రకటించారు. మృతుడు లక్ష్మీనాయుడు భార్య సుజాతకు ఇద్దరు చిన్నారులకు: చెరో ?5 లక్షల చొప్పున మొత్తం ?15 లక్షల సాయం, అదనంగా ముగ్గురికీ కలిపి 6 ఎకరాల భూమి కేటాయింపు.మృతుడి సోదరుడు పవన్ నాయుడు (వెన్నుపూస గాయాలతో బాధపడుతున్న): ?5 లక్షల సాయం 4 ఎకరాల భూమి, వైద్య చికిత్స ఖర్చులకు ప్రత్యేక సాయం.గాయపడిన మరో యువకుడు భార్గవ నాయుడు:


లక్ష్మీ నాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న కలెక్టర్ శుక్లా, మంత్రి నారాయణ తదితరులు

?3 లక్షల సాయం హాస్పిటల్ ఖర్చులకు అదనపు సాయం ప్రభుత్వం తరపున అందజేయడం జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు.

**ఫాస్ట్ ట్రాక్ కోర్టుతో కఠిన శిక్ష..**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నిందితుడు హరిచంద్ర ప్రసాద్ పై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా తక్షణ విచారణ జరిపి కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు.ఈ దుర్ఘటన పై తీవ్రంగా స్పందిస్తూ సమాజంలో ఇలాంటి చెడు ఆలోచనలు ఉన్న వ్యక్తులు మానసికంగా మారాలని, సోదరభావంతో జీవిస్తేనే సమాజానికి శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నష్టాన్ని ఎవరూ పూడ్చలేకపోయినా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మనసుతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం హర్షదాయకమని, ఆ కుటుంబం తరఫున, నియోజకవర్గ ప్రజల తరపున సీఎం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వర్షాలతో మొక్కజొన్న రైతులు విలవిల

**రబీ సాగుకు తీవ్ర నష్టం..**

**అట్లూరు, అక్టోబర్ 22:**
పంటకాలం ప్రారంభం కావడంతో గత పది రోజులుగా జొన్న, మొక్కజొన్న పంటలను రైతులు అధికంగా సాగు చేపట్టారు. పది రోజులుగా మండల వ్యాప్తంగా ఆరుతడి పంటలను రైతులు సాగు చేపట్టారు. అట్లూరు మండలం కామసముద్రం గ్రామం వరదరాజు పల్లి గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి విత్తిన విత్తనం మొలక రాకపోవడంతో కొంతమంది రైతుల పంట పొలాలలోకి ఎక్కువగా నీరు చేరడంతో మొలకలు నీట మునిగి రైతులు తీవ్ర నష్టం చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. కాస్త ముందుగా సాగు చేపట్టిన రైతులు కూడా తుఫాను ప్రభావంతో గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి విత్తనాలు మొలకెత్తలేదు. ప్రస్తుతం అధిక వర్షానికి విత్తనం మొలకెత్తే పరిస్థితి కనిపించడం లేదు. ఎకరాకు రూ.20 నుంచి 30 వేల వరకు సాగు ఖర్చులు అయ్యాయని ఇది పూర్తిగా నష్టమని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం రబీలో పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.


నీట మునిగిన పంట పొలాలు

## ఆత్మ రూపే జ్యోతులు వెలిగించడం ద్వారా సుఖ శాంతులు

**బ్రహ్మకుమారి సుధారాణి ..**

**హిరమండలం, అక్టోబర్ 22:**
హిరమండలంలోని విశ్వ కళ్యాణ భవనం యందు దీపావళి ఉత్సవాలు కార్యక్రమం బుధవారం నిర్వహించారు.చాపర ఇన్ చార్జీ రాజయోగిని బ్రహ్మ కుమారీ సుధారాణి మాట్లాడుతూ ఆత్మ రూపే జ్యోతులు వెలిగించడం వలన సుఖం శాంతి ఉంటుందని తెలిపారు. ఆధ్యాత్మిక జ్ఞానం ద్వారా మనలోని


మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్వరుడు


కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మకుమారీలు

చెడు గుణాలు దూరం చేసి, మంచి లక్షణాలు కలిగి లక్ష్మీ లాగా ఉండాలని లక్ష్మీ దేవి దేవత మూర్తి రూపం లో అలంకరణ చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హిరమండలం ఎస్ ఐ వెంకటేశ్వరులు, బ్రహ్మ కుమారీలు మోహిని రాజ్యలక్ష్మి చంద్రిక వనజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి..**
**ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్..**



**గూడూరు, అక్టోబర్ 22 :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ అన్నారు. బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడినట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, దీనివలన మన ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు ఎక్కడైనా వర్షాల వలన ఇబ్బందులు కలిగిన స్థానిక నాయకులు అందుబాటులో ఉండి వారికి సహాయం అందించాలని అన్నారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు తక్షణం చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..**



**నెల్లూరు, అక్టోబర్ 22:** అల్పపీడన ప్రభావంతో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అనుకోని అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ముందు జాగ్రత్తగా అనువైన ఆశ్రయ కేంద్రాలకు(షెల్టర్స్) తరలించాలన్నారు. ప్రజలు జిల్లా కలెక్టరేట్ లో అధికారులు 0861 2331261, 7995576699 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని, ప్రజలకు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయాలన్నారు. ప్రజల భద్రతకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అన్ని శాఖల అధికారులు ప్రధానంగా మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు ప్రజలు అందుబాటులో ఉంటారన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని, వాగులు,వంకలు,నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటి సమీపంలో ఉండొద్దని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు,గోడలకు దూరంగా ఉంటూ ప్రజలు సురక్షిత ప్రాంతంలో ఉండాలని,ప్రజల భద్రతకు ప్రభుత్వ అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. తడిచిన విద్యుత్ స్తంభాలు, ఇనుప స్తంభాలు, గోడలను ముట్టుకోవద్దని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్య ఉన్నా వారిని సంప్రదించాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు కూడా ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తీరప్రాంత మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్ళొద్దని, వర్షాలు తగ్గేంత వరకు సురక్షితంగా ఉండాలని సూచించారు.

## ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలి

**పెన్నా కరకట్టల పటిష్టతపై దృష్టి సారించండి..**
**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..**



**నెల్లూరు, అక్టోబర్ 22 :** ఓ వైపు విస్తారంగా కురుస్తున్న వర్షాలు మరోవైపు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కోవూరు నియోజకవర్గ ప్రజలు మరియు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు సూచించారు. సోమశిల జలాశయం నుంచి భారీ ఎత్తున వరద నీరు వస్తుండడంతో నియోజవర్గ పరిధిలోని పెన్నా నది పరివాహక ప్రాంతాల్లోని కరకట్టల పటిష్టత పై దృష్టి సారించాలని ఆమె అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముందు జాగ్రత్తగా తీర ప్రాంత గ్రామాలైన మైపాడు, గంగపట్నం,రామతీర్థంలలో సైక్లోన్ షెల్టర్లను తుఫాను బాధితుల కోసం సిద్ధం చేయాలని కోరారు. భారీ వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేట్ లో అధికారులు 0861 2331261, 7995576699 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని, ప్రజలకు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయాలన్నారు. ప్రజల భద్రతకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ ,విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు ప్రజలు అందుబాటులో ఉంటారన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని, వాగులు,వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటి సమీపంలో ఉండొద్దని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలకు దూరంగా ఉంటూ ప్రజలు సురక్షిత ప్రాంతంలో ఉండాలని, ప్రజల భద్రతకు ప్రభుత్వ అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. తడిచిన విద్యుత్ స్తంభాలు, ఇనుప స్తంభాలు, గోడలను ముట్టుకోవద్దని సూచించారు. తుఫాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం జరగనున్న నేపథ్యంలో గ్రామాలలోని వాటర్ ట్యాంకులు నీళ్లతో నింపి పెట్టాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిత్యం అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్య ఉన్నా వారిని సంప్రదించాలని పేర్కొన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తీరప్రాంత మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్ళొద్దని, వర్షాలు తగ్గేంత వరకు సురక్షితంగా ఉండాలని సూచించారు.

## జాగ్రత్తలు తీసుకోండి


**ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..**



**నెల్లూరు, అక్టోబర్ 22 :** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాబోయే రెండు రోజులు మన నెల్లూరు జిల్లా లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు ప్రభుత్వ అధికారులు అధిక ప్రాధాన్యత నిస్తూ..అప్రమత్తంగా వ్యవహరించాలని ఎమ్మెల్సీ మరియు వైఎస్ఆర్సిపి సిటీ ఇంచార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజల భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని,ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహాయాన్ని అందించి ఆదుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు తరలి వెళ్లాలి. వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటిని దాటే సాహసం అస్సలు చేయవద్దు అని అన్నారు. పాత మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలకు దూరంగా ఉంటూ సురక్షిత ప్రాంతంలో ఉండండి అని తెలిపారు. ఎలక్ట్రిక్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దు. ఇంట్లోకి నీరు వస్తే వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండిఅని,తగినంత త్రాగునీరు, మందులు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, పొడి ఆహారం వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలి అని సూచనలు ఇచ్చారు. వర్షంలో లేదా వరద నీటి దగ్గర పిల్లలు ఆడకుండా చూసుకోవాలి అని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.

## నేడుఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యంలో రెండవ మెగా జాబ్ మేళా

***నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి ..***
***యువ నాయకులు మారినేని రామకృష్ణ..***



**ఉదయగిరి(వరికుంటపాడు) అక్టోబర్ 22:** ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయగిరి మండల కేంద్రంలోని శ్రీ మేకపాటి గౌతంరెడ్డి అగ్రికల్చరల్ కాలేజి ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సారధ్యంలో పలు కంపెనీలు వారి మేనేజర్లతో మెగా జాబ్ మేళా ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని యువ నాయకులు మారినేని రామకృష్ణ తెలిపారు. వరికుంటపాడు మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ం రెండవ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన యువతి యువకులు https://naipunyam.ap.gov.in/user registration వెబ్ సైట్ లింకు నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని పదవ తరగతి పైబడి చదివిన 18 సంవత్సరాల నుండి 39 సంవత్సరాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ చక్కని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు

**పొంగిపొర్లుతున్న వాగులు వంకలు ..**
**పలుచోట్ల రాకపోకలకు అంతరాయం,**
**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**
**పరిశీలించిన తహసీల్దార్లు**
**హేమంత్ కుమార్, నాగరాజు ..**



పొంగుతున్న వాగు

**ఉదయగిరి(వరికుంటపాడు) అక్టోబర్ 22 :** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండటంతో ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తూ వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాల్లో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు మండల తహసీల్దారు హేమంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా హేమంత్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు కురుస్తున్న భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని పాడి పశువులు, విద్యుత్ స్తంభాలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. గ్రామాల్లో ఎక్కడైనా విపత్కర పరిస్థితిలో సంభవిస్తే వెంటనే తాసిల్దార్ కార్యాలయానికి అలాగే క్షేత్రస్థాయి సిబ్బందికి వెంటనే తెలియజేయాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే దుత్తలూరు మండలంలో ముత్తరాసిపల్లి,ఎరుకలు పిల్ల పేరు వాగులను తాసిల్దార్ నాగరాజు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పైనుంచి విస్తృతంగా వరద వస్తుండడంతో వాగులలో రాకపోకలకు అంతరాయం చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. విస్తృతంగా వర్షాలు కురుస్తున్నడం వలన ప్రయాణికులు వాగులు వంకలు విస్తృతంగా పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రవాహం తగ్గిన తర్వాత దాటవలసిందిగా తెలిపారు. అన్ని గ్రామాలలో సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయి అధికారులు అందుబాటులో ఉన్నారని ఎటువంటి విపత్కర పరిస్థితి అయిన వెంటనే మండలంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని కోరారు. అంతేకాకుండా కొండాపురంలో సత్యవోలు తదితర గ్రామాలలో వాగులు వంకలు,పొంగి ప్రవహిస్తున్నాయి. అక్కడ కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సంధి రెడ్డి లక్ష్మీనారాయణ, మనోహర్ పంచాయతీ కార్యదర్శి గోళ్ళ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



*వరద నీటి ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్లు హేమంత్ కుమార్, నాగరాజు. నాయకులు*

# నగర పాలక సంస్థ అధికారుల సేవలు ప్రశంసనీయం

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..**

**నెల్లూరు, అక్టోబర్ 22 :** గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు నెల్లూరు నగరాన్ని అతలాకుతలం చేస్తున్నప్పటికీ నగర పాలక సంస్థ అధికారులు అన్ని ముందస్తు చర్యలు తీసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగర ప్రజలకు సేవలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కొనియాడారు. చిన్న వర్షానికే ఇబ్బందులు పడే నగర ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ, నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ నందన్ ఆధ్వర్యంలో అధికారులు పగలు, రాత్రి లేకుండా కష్టపడి పని చేశారు. పది డివిజన్లలో సిబ్బంది ని 3 షిఫ్ట్ లుగా విభజించి మురుగునీరు, పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ద పెట్టి చర్యలు చేపట్టారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలైన అభిరామ్ హోటల్ సెంటర్, వి ఆర్ సి సెంటర్, లీలామహల్ సెంటర్, లక్కీ షాపింగ్ మాల్ సెంటర్, సండే మార్కెట్ తదితర ప్రాంతాల్లో మురుగునీటి కాలువల శాశ్వత నిర్మాణాలను తాత్కాలికంగా తొలగించి డ్రైనేజి సిస్టం ను సరిచేశారు. దాంతో పడిన నీరు పడినట్లుగా కాలువలు ద్వారా వెళ్లాయి. అదేవిధంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేట్, రామలింగాపురం, మాగుంట లే అవుట్ ప్రాంతాల్లోని అండర్ పాస్ ల వద్ద బయటి ప్రాంతాల నీరు చేరకుండా డైవర్షన్ చర్యలు తీసుకున్నారు. దాంతో నగరంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆటంకం లేకుండా తమ దైనందిత కార్యకలాపాలు సాగించారు. అదేవిధంగా నగరం లోని ప్రధాన కాలువల్లో సిల్ట్ తీసివేయడంతో వర్షపు నీరు సాఫీగా సాగింది. గతంలో చిన్నపాటి వర్షానికి ఇబ్బందులు పడే ప్రజలు ప్రస్తుత భారీ వర్షాలకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడం తో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ నందన్ సేవలను స్ఫూర్తి గా తీసుకుని అధికారులందరూ విపత్తు సమయంలో చొరవ తో పనిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



*నెల్లూరు నగరపాలక సంస్థ చేపట్టిన పనులను స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ శుక్లా*



*ముందస్తు చర్యలో భాగంగా ప్రోక్లైన్ ద్వారా పనులు మొదలుపెట్టిన నగరపాలక సంస్థ సిబ్బంది*

## జొన్నవాడ ఆలయ ప్రాంగణంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమం

**నెల్లూరు, అక్టోబర్ 22:** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతోన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమం విశేషంగా జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి,సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి,పాలక మండలి సభ్యులు ఆకాశ దీపోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు. తొలుత ఆలయ అర్చకులు శ్రీ స్వామి వారి ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక కంచు పాత్ర లో దీపం ను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఆకాశ దీపోత్సవం ను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, పాలక మండలి సభ్యులు కీలుకుప్ప. శ్రీనివాసులు, ముంగర సుధాకర్ , ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



*విశేషంగా జరిగిన ఆకాశ దీపోత్సవ కార్యక్రమం*



*నాఊరుపల్లి పెద్దబాబు పొంగి నాలుగు గ్రామాలకు రాకపోకలు స్తంభించడంతో పరిశీలిస్తున్న ఎస్పీ అజిత వేజెండ్ల*

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల..**

**నెల్లూరు, అక్టోబర్ 22:** నెల్లూరుజిల్లాలో తుఫాన్ కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని అధికారులతో పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల సూచించారు. పొదలకూరు మండలంలోని నావూరుపల్లి పెద్దవాగు పొంగి నాలుగు గ్రామాలకు రాకపోకలు స్తంభించడంతో వాగు ఉధృతిని బుధవారం సాయంత్రం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు తగ్గుముఖం పట్టి కాలువలు, వాగుల్లో నీటి ప్రవాహం తగ్గేవరకు రైతులు, ప్రజలు సాహసించి వాటిని దాటే ప్రయత్నం చేయరాదన్నారు. పెన్నా నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు ముఖ్యంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసులు, పొదలకూరు సిఐ ఏ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ మహమ్మద్ హనీఫ్, పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు పాల్గొన్నారు.



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎద్దు

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవం బలి

**గూడూరు, అక్టోబర్ 22 :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నోరులేని మూగజీవాలు కంచలేని ట్రాన్స్ ఫారం వద్దకు వెళ్లి విద్యుత్ షాక తో చనిపోతున్నాయి. గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కారణంగా ఆకలి తట్టుకోలేక పచ్చిక కోసం "ట్రాన్స్ ఫారం" సమీపంలోకి వెళ్లి విద్యుత్ షాక్ తో నడి రోడ్డుపై బుధవారం రోజు గిల,గిలా కొట్టుకుంటూ ఆవు ప్రాణాలు వదలడం జరిగింది. విద్యుత్ సంబంధిత లైన్ మ్యాన్ లు విద్యుత్ షాక్ తో నోరులేని మూగజీవం చనిపోయి పడి ఉన్నా చూసి చూడనట్లు, మాకు ఏమీ తెలియదు మేము ఏమి చూడలేదు అన్నట్లు వారు మరమ్మతులు చేసుకుని వెళ్ళిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. వివరాలలోకి వెళితే తిరుపతి జిల్లా గూడూరు లోని సాదుపేట సెంటర్ లో నడి రోడ్డుపై నివాసాల మధ్య ట్రాన్స్ ఫారం ఉంది. నిత్యం వాహనాలు రాకపోకలు మరియు అదే మార్గంలో జిల్లా పరిషత్ బాలికల, బాలుర,హైస్కూల్స్, ఇలాంటి ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్లు చాలా దగ్గర ఉన్నాయి. ప్రతినిత్యం అధికారులు ప్రభుత్వ సంబంధిత కార్యాలయాలకు అదే మార్గంలో వెళుతుంటారు, పాదా చారులతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం విద్యుత్ అధికారులు అక్కడ ట్రాన్స్ ఫారం చుట్టూ సేఫ్టీ గా గోడ కట్టేందుకు మెటీరియల్ అక్కడికి చేర్చడం కొంతకాలానికి కట్టకుండానే మళ్లీ ఆ మెటీరియల్ తీసుకెళ్ళిపోవడం జరుగుతూ ఉంది. నివాసాల మధ్యనున్న ట్రాన్స్ ఫారం ను ఎత్తివేయా లంటూ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు స్థానికులు ఎన్ని గపాలు మొరపెట్టుకున్న వాళ్లు నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో అటు వెళ్తున్న వయసు మళ్ళిన వృద్ధులు, స్కూల్ పిల్లలు, భయపడిపోతున్నారు, నోరులేని మూగజీవాలు వారానికి ఒకటి చొప్పున ప్రమాదానికి బలి అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధం అధికారులు వెంటనే ఆ ట్రాన్స్ ఫారం కు రక్షణ గోడ లేకపోతే వేరే ప్రాంతానికి మార్చే ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## నేడే మెగా జాబ్ మేళా


***నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి ..***
***మండల కన్వీనర్ నర్సారెడ్డి***



**ఉదయగిరి(వింజమూరు) అక్టోబర్ 22:** ఉదయగిరి మండల కేంద్రంలోని శ్రీ మేకపాటి గౌతంరెడ్డి అగ్రికల్చరల్ కాలేజి ప్రాంగణంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సారధ్యంలో గురువారం మెగా జాబ్ మేళా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వింజమూరు మండల కన్వీనర్ నర్సారెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన యువతి యువకులు https://naipunyam.ap.gov.in/user registration వెబ్ సైట్ లింకులో నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని పదవ తరగతి పైబడి చదివిన 18 సంవత్సరాల నుండి 39 సంవత్సరాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ చక్కని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యంలో నేడు మెగా జాబ్ మేళా

***నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోండి..***
***మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు ..***



**ఉదయగిరి(కొండాపురం) అక్టోబర్ 22** నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నిరుద్యోగ యువతి యువకులు ముఖ్యంగా కొండాపురం మండలంలోని చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఉదయగిరి మండల కేంద్రంలోని శ్రీ మేకపాటి గౌతంరెడ్డి అగ్రికల్చరల్ కాలేజి ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సారధ్యంలో పలు కంపెనీలు వారి మేనేజర్లతో మెగా జాబ్ మేళా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు తెలియజేశారు. ఆసక్తి కలిగిన యువతి యువకులు https://naipunyam.ap.gov.in/user registration వెబ్ సైట్ లింకు నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని పదవ తరగతి పైబడి చదివిన 18 సంవత్సరాల నుండి 39 సంవత్సరాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ చక్కని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

## సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ..

**డి హిరేహాల్ అక్టోబర్ 22**

రాయదుర్గం నియోజకవర్గం లోని డి హిరే హాల్ మండలం మురిడి గ్రామంలో జరిగిన హత్య సంచలనం సంచలం రేపింది. భార్య నాగమణిని (33)ని భర్త బోయ హనుమంతరాయ హత్య చేశాడు సంఘటన ఆలస్యంగా విలువలోకి వచ్చింది. నిందితుడు హనుమంతరాయను బుధవారం ఉదయం కల్యం గ్రామం బస్ స్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె వెంకటరమణ తెలిపారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జరిగిన హత్య పై వివరాలు వివరించారు. మురిడి గ్రామానికి చెందిన బోయ హనుమంతరాయ బోయ నాగమణి దంపతులు అన్యోన్యంగా జీవనం సాగించే వారిని రూరల్ సీఐ తెలిపారు. ఈ నేపథ్యంలో భర్త పని పాట లేకుండా మద్యం మత్తుకు బానిసై భార్యతో ప్రతిరోజు గొడవ చేసేవాడని స్థానికులు చెప్పినట్లు ఆయన తెలిపారు. తాగుడుకు డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు భార్యపై అనుమానం పెంచుకొని నిత్యం హింసించేవాడని తమ విచారణలో తెలియనట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 20న సోమవారం అర్ధరాత్రి 3 గంటల ప్రాంతంలో తనకు తెలియకుండా బయటికి పోయి ఇంటికి వచ్చిందని, కోపంతో ఇంటి బయట పిల్లలతో కలిసి నాగమణి నిద్రపోతుండగా తెల్లవారుజామున 4:30 గంటల ప్రాంతంలో ఇంటిలో ఉన్న గొడ్డలితో హనుమంతరాయప్ప భార్య నాగమణి తలపై నరికి పరారయ్యాడని రాయదుర్గం రూరల్ సీఐ కే వెంకటరమణ తెలిపారు. మృతురాలు అన్న శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు హనుమంతరాయప్ప పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పరారీలో ఉన్న హనుమంతరాయ ను పట్టుకోవడానికి డి హిరేహాల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బంది తో వెతికినట్లు ఆయన తెలిపారు. ఈరోజు ఉదయం బుధవారం కళ్లెం గ్రామం బస్టాప్ వద్ద ఉన్న హనుమంతరాయను అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. నిందితుడు హనుమంతరాయను విచారించగా తాగడానికి డబ్బులు ఇవ్వలేదని మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని కోపంతో నేనే గొడ్డలితో నరికి చంపానని ఒప్పుకున్నట్లు రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. 48 గంటల లోపే హత్య కేసును చేదించడంతో జిల్లా ఎస్పీ, కళ్యాణదుర్గం డీఎస్పీ డి హిరేహాల్ పోలీసుల లను అభినందించారు.


హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న రాయదుర్గం రూరల్ సిఐ కె వెంకటరమణ ; హిరేహాల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

# గుత్తి పోలీస్ స్టేషన్ తనిఖీ

## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ..

**గుత్తి, అక్టోబర్ 22:**

గుత్తి పోలీస్ స్టేషన్ను బుధవారం అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుత్తి పోలీస్ స్టేషన్లో 2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్ ప్రాంగణం, లాకప్స్, రికార్డులు, ప్రాపర్టీ స్టోరేజ్ రూమ్, కేస్ డైరీ ఫైళ్లను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణలో మరింత క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజా సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో శుభ్రత, రికార్డుల నిర్వహణ, సాంకేతిక వనరుల వినియోగం, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. కేసుల పెండెన్సీ తగ్గించాలి. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచాలి. దొంగతనం కేసుల్లో రికవరీ సాధించాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేయాలని సుచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, గుత్తి సి.ఐ రామారావు, ఎస్సై సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు .


గుత్తి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్


గుత్తి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జగదీష్

# మడకశిర మండలానికి 3 కోట్లు బిటి రోడ్లు మంజూరు

*మడకశిర మండల కన్వీనర్ నాగరాజు ..*

**రోళ్ల, అక్టోబర్ 22 :**



మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చొరవతో మడకశిర మండలంలోని మూడు గ్రామపంచాయతీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం కింద బిటి రోడ్లు నిర్మాణానికి 3 కోట్లు మంజూరు అయినట్లు మడకశిర మండల పార్టీ కన్వీనర్ నాగరాజు తెలిపారు. రేకులకుంట నుండి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వరకు బిటి నిర్మాణం,నల్లయనపల్లి నుండి కర్ణాటక సరిహద్దు వరకు బిటి రోడ్డు నిర్మాణం,కోనప్పపాలెం నుండి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ రోడ్లు మంజూరైనందుకు గ్రామపంచాయతీ ప్రజలు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకి మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు ధన్యవాదలు తెలియజేశారు.

# శ్రీశైలంలో కార్తీక మాస పూజలు ప్రారంభం

## కొనసాగుతున్న భక్తుల రద్దీ ..

**శ్రీశైలం, అక్టోబర్ 22 :**

శైవ క్షేత్రంగా శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక మాస ప్రారంభ నిపురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు పవిత్ర పాతాళ గంగ లో పుణ్యస్నానాలు చేసి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్ళను దర్శించుకునేందుకు వేకువజాము నుండే క్యూ లైన్లో వేచి ఉన్నారు. కార్తీక మాసం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి తమ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. కార్తీక మాస నెల అంతం కూడా భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. కార్తీక మాసంలో శ్రీశైలం వచ్చే భక్తులకు కార్తీకదీపం వెలిగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు దేవస్థానం వారు చేశారు. కార్తీక మాసంలో దేవస్థానం ఏర్పాట్లను కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు ప్రత్యేకంగా పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా సమన్వయంతో పనిచేసి శ్రీశైలం వచ్చే ప్రతి భక్తుడికి కూడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు సూచించారు.


స్వామి అమ్మవార్ల దర్శనం కోసం క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు




శ్రీశైలంలో ప్రారంభమైన శివ భజనలు . కార్తీకదీపలు వెలిగిస్తున్న భక్తులు

# మండలానికి 3 కోట్లు బిటి రోడ్లు మంజూరు

మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న..
సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి..
ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ ..
మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ ..




**రోళ్ల, అక్టోబర్ 22 :**

మడకశిర శాసనసభ్యులు ఎం ఎస్ రాజు మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చొరవతో మండలంలోని మూడు గ్రామపంచాయతీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం కింద బిటి రోడ్లు నిర్మాణానికి 3 కోట్లు మంజూరు అయినట్లు మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ తెలిపారు. పిల్లిగుండ్లు నుంచి దొడ్డేరి బి.టి రోడ్డు 1.20 కోట్లు మంజూరు. రత్నగిరి గ్రామం సి.సి డ్రెయిన్ 0.30 లక్షలు, మల్లసముద్రం వయ రామప్ప దేవాలయము హునిసేకుంట బి.టి. రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. ఈ రోడ్లు మంజూరైనందుకు గ్రామపంచాయతీ ప్రజలు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకి మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.




# ఉపాధి హామీ పథకం కింద బిటి రోడ్లు మంజూరు

వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్. గణేష్..
మండల కన్వీనర్ దేవగనపల్లి కృష్ణమూర్తి..
మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు..




**అమరాపురం, అక్టోబర్ 22:**

అమరాపురం మండలంలోని రెండు గ్రామ పంచాయతీలకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా బి.టి. రోడ్ల నిర్మాణానికి 2 కోట్లు నిధులు మంజూరైనట్లు అమరాపురం మండల సహకార సంఘం అధ్యక్షుడు ఎన్ గణేష్, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలిపారు. హేమావతి అమరాపురం మెయిన్ రోడ్డు నుంచి చిత్రాలింగేశ్వర దేవాలయం వరకు( మద్దనకుంట సమీపం), హేమావతి హాసహట్టి మెయిన్ రోడ్డు నుంచి కోర్రేవు కర్ణాటక బార్డర్ వరకు వయా (రంగనాథ స్వామి దేవాలయం) రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలు రోడ్లు మంజూరైనందుకు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎంపీపీ దానమ్మపై వీగిన అవిశ్వాసం

## కూటమి నేతల్లో ఆనందం ..

**ఆదోని, అక్టోబర్ 22:**

ఆదోని మండల ప్రజా పరిషత్ మండల అధ్యక్షురాలు దానమ్మ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. వైకాపా పార్టీ ఎంపీటీసీలు దానమ్మపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే అవిశ్వాస తీర్మానం సమావేశానికి కోరం లేనందున వీగిపోయినట్లు ఆదోని సబ్ కలెక్టర్ తోట అజయ్ కుమార్ విలేకరులకు స్పష్టం చేశారు. అవిశ్వాసం వీగిపోవడంతో కూటమినేతల్లో ఆనందాలు వెల్లువయ్యాయి. ఆదోని మండలం ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా వైకాపా పార్టీ నుండి ఎన్నికైన దానమ్మను ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మండల అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. అయితే ఎన్నికల్లో వైకాపా పార్టీ అధికారం కోల్పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆదోని నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన పార్థసారథి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అప్పుడు వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన దానమ్మ ఆమె భర్త పంపాపతి బిజెపిలో చేరి పార్థసారథి వెంట నడిచారు. దానమ్మ బిజెపి పార్టీలో చేరడంతో ఆగ్రహించిన వైకాపా ఎంపీటీసీలు దానమ్మ పైన అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఆదోని మండలంలో మొత్తం 209 ఎంపీటీసీ స్థానాలను వైకాపా కైవసం చేసుకోవడం జరిగింది. అందువల్లనే దానమ్మ గతంలో వైకాపా పార్టీలో ఉంటూ వైకాపా ఎంపీటీసీగా గెలవడంతో ఆమెను ఎంపీటీసీలు అంతా కలిసి మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. అయితే ఎన్నికల తర్వాత రాజకీయ ముఖచిత్రం మారి రాజకీయాలు మారడంతో దానమ్మ బిజెపి పార్టీలో చేరింది. బిజెపిలో చేరిన ఆమెను అధ్యక్షురాలుగా దించటానికి ఎంపీటీసీ సభ్యులు, అవిశ్వాస తీర్మానం సబ్ కలెక్టర్కు అందజేశారు అయితే అవిశ్వాస తీర్మానంలో కొందరు ఎంపీటీసీ సభ్యుల సంతకాలలో ఫోర్జరీ చేశారంటూ కాబట్టి అవిశ్వాసం తీర్మానం రద్దు చేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించింది. విచారణ జరిపిన హైకోర్టు కేసును కొట్టి వేసింది. దీంతో బుధవారం రోజు సబ్ కలెక్టర్ తోట అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. ఓటింగులో 19 మంది ఎంపీటీసీలు హాజరు కావాల్సి ఉండగా, 16 మంది ఎంపీటీసీలు మాత్రమే హాజరు కావడంతో కోరం లేకపోయింది కాబట్టి అవిశ్వాస తీర్మానం దిగిపోయినట్టు సబ్ కలెక్టర్ తోట అజయ్ కుమార్ ప్రకటించారు. వాస్తవానికి 29 మంది ఎంపీటీసీలు ఎన్నిక కావడం జరిగింది. ఇందులో ఇద్దరు ఎంపీటీసీలు చనిపోయారు. ఒక ఎంపీటీసీ రాజీనామా చేశారు. దానమ్మ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం గెలవాలంటే 19 మంది ఎంపీటీసీలు హాజరు కావలసి ఉండగా కేవలం 16 మంది ఎంపీటీసీలు మాత్రమే హాజరు కావడం జరిగింది. అవిశ్వాసానికి ముందు రోజే బైచిగేరి గ్రామానికి చెందిన ఎంపీటీసీ నాగభూషణం రెడ్డిని కూటమి నాయకులు కిడ్నాప్ చేశారని తాలూక పోలీస్ స్టేషన్లో ఆయన భార్య విజయలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరో ఇద్దరూ ఎంపీటీసీలో కనిపించకుండా పోయారు. ఈ దశలో జరిగిన అవిశ్వాస తీర్మానం చర్చకు రావాలంటే కనీసం 19 మంది ఎంపీటీసీలు వస్తేనే కోరమొస్తుంది. 16 మంది మాత్రమే హాజరు కావడంతో కోరం లేకుండానే అవిశ్వాస తీర్మానం వీగిపోవడం వైకాపా పార్టీకి తీరని నష్టాన్ని తెచ్చిపెట్టింది. బిజెపిలో చేరిన దానమ్మ అవిశ్వాస తీర్మానం నుండి గట్టెక్కింది. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరుగుతున్నందున పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బిజెపి, తెలుగుదేశం తెలుగుదేశం తెలుగుదేశం, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మండల పరిషత్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అవిశ్వాస తీర్మానం వేగిపోయినట్లు తెలియడంతో కూటమినేతలో హర్షంవ్యక్తం అయింది. సంబరాలు చేసుకున్నారు . దానమ్మ, పంపాపతికి పూలదండలు వేశారు.


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ తోట అజయ్ కుమార్


పరిషత్ కార్యాలయం వద్ద కూటమి నాయకులు


మండల పరిషత్ కార్యాలయంలోని వెళ్లకుండా విచారిస్తున్న పోలీసులు . మండల పరిషత్తు కార్యాలయం వద్ద భారీ బందోబస్తు

# మిథున్ రెడ్డితో విడివిడిగా నాయకుల సమావేశం

## కొలిక్కిరాని ఎంపీపీ, ఎంపీటీసీల పంచాయతీ ..
## నేడో రేపో జిల్లాలో మరోమారు సమావేశం ..

**రోళ్ల, అక్టోబర్ 22 :**

రాయలసీమ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి తో నియోజకవర్గ నాయకులు బుధవారం హైదరాబాద్ లో విడివిడిగా కలిసినట్లు సమాచారం. రోళ్ల ఎంపీపీ, ఎంపీటీసీ ల పంచాయతీ గత 25 రోజులుగా హాట్ టాపిగా మారిన విషయం తెలిసిందే. మరో 6 నెలలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరపడానికి సన్నాహకలు జరుపుతున్న ప్రభుత్వం ప్రస్తుత ఎంపీపీ వైపే అధిష్టానం మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. కాని ప్రస్తుత ఎంపీపీ, వైస్ ఎంపీపీ లను దింపాలని 8 మంది ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం కు పట్టుబట్టిన విషయం తెలిసిందే. కాని ఎంపీపీ, ఎంపీటీసీ ల మధ్య సమన్వయం చేయడానికి జిల్లా అధ్యక్షులు ఉషాశ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయ కర్త చేస్తున్నా ప్రయత్నాలకు ఎంపీటీసీ లు ససేమిరా అంటుండడం తో తలనొప్పిగా మారింది. ఈక్రమంలో రాయలసీమ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం తో బుధవారం జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయ కర్త, ఈరలక్కప్ప, మాజీ మంత్రి నరసేగౌడ్, నాయకులు గోవర్ధన్ రెడ్డి,జీబీ శివకుమార్, హలకూరు కాంతరాజు,రంగేగౌడ్, ఎంపీపీ కవిత, విజయరాంగే గౌడ్,లు ముందుగానే వెళ్లి ఇక్కడి పరిస్థితి ని వివరించినట్లు తెలిసింది. ఆతరువాత వెళ్లిన అనంతరాజు జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప తో కలిసి మిథున్ రెడ్డి ని కలిసినట్లు సమాచారం. ఎంపీటీసీ ల అవిశ్వాసంపై వచ్చిన చర్చకు ఇది 8 మంది ఎంపీటీసీలతో కూడిన సమస్యని వారితోనే చర్చిస్తే బాగుంటుందని జడ్పీటీసీ అనంతరాజు మిథున్ రెడ్డి తో అన్నట్లు తెలిసింది. ఎంపీటీసీ లను పిలిపించుకొని మరోమారు జిల్లా లోనే నేడో రేపో చర్చించాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం. గత నాలుగు రోజుల క్రితం పరిగి లో ఎంపీటీసీలతో చర్చించిన కొల్లిక్కిరాని సమస్య నేడో రేపో జరిగే సమావేశంలో సమస్య కొల్లిక్కి వస్తుందన్న సందేహం ప్రశ్నర్థకంగా మారింది.



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ శాసనసభ్యులు వై.వెంకటరామ రెడ్డి

# కూటమి పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు

## వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి..

**గుత్తి, అక్టోబర్ 22:**
అధికార పార్టీ నేతల అరాచకాలపై వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పట్ల మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యవహరించిన తీరుపై తీవ్రవ్యాఖ్యలు చేశారు. బుధవారం గుత్తిలో నిర్వహించిన 'రచ్చబండ'లో అనంత మాట్లాడారు. తాడిపత్రిలో అమరవీరుల దినోత్సవం రోజే పోలీసుల సమక్షంలోనే "రేయ్ ఏఎస్పీ.. ఎస్పీ లేకపోతే మీ ఇంట్లోకి దూరేవాడిని" అంటూ జేసీ ప్రభాకర్‌రెడ్డి బెదిరించడాన్ని చూస్తే ఈ ప్రభుత్వంలో సామాన్యులకే కాదు.. చివరకు ఐపీఎస్‌లకూ రక్షణ లేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. 24 గంటలు గడిచినా డీజీపీ, డీఐజీ, ఎస్పీ స్పందించలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. సాక్షాత్తూ ఏఎస్పీకే గతిలేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసుల గౌరవాన్ని పెంచుతాం.. అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అమరవీరుల దినోత్సవం రోజున ప్రసంగించారని, అదే రోజు తాడిపత్రిలో ఒరేయ్ ఏఎస్పీ అంటుంటే ఇక మీరేం పోలీసుల గౌరవాన్ని పెంచుతారని మండిపడ్డారు. పోలీసులు చట్టప్రకారం నడుచుకోవాలని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి

పుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని వర్గాల ప్రజల పైన జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం అమలు అవుతుందని ప్రతిపక్షాలకు ప్రజలకు కనీస రక్షణ కరువైనది ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఈ సమావేశంలో గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త వై వెంకట్రాంరెడ్డి గుత్తి మున్సిపల్ చైర్పర్సన్ వన్నూరుబి, గుత్తి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు మధుసూదన్ రెడ్డి గంగరాజు హుస్సేన్ పీరా గోవర్ధన్ రెడ్డి రంగస్వామి గురు ప్రసాద్ యాదవ్ తో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు

# వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### గుత్తిలో రచ్చబండ కార్యక్రమం..

**గుత్తి, అక్టోబర్ 22:**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టినట్లు వైకాపా నేతలు అన్నారు. గుత్తి పట్టణంలోని కేఎం ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్ సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా ఎన్నికల అబ్జర్వార్ బోయ తిప్పేస్వామి, మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వై.వెంకటరామ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలని అలానే ప్రజా సంఘాలు కూడా కలుపుకొని ప్రతి నియోజకవర్గంలో 50 నుండి 60 వేల వరకు సంతకాలు సేకరించాలని అనంతరం రాష్ట్రంలో కోటి సంతకాలు పూర్తయిన తరువాత మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తో పాటు పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, నియోజకవర్గం సమన్వయకర్తలతో కలిసి గవర్నర్ గారికి సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు,అలానే వైస్సార్సీపీ పార్టీ గ్రామ,వార్డు కమిటీలు ఏర్పాటు చేసి ప్రజా పోరాటం ముందు వరుసలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం మండల కన్వీనర్లు పాల్గొన్నారు.



రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అబ్జర్వార్ బోయ తిప్పేస్వామి, పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

# ఘనంగా శ్రీ బళ్లారి దుర్గమ్మ ఉత్సవాలు

## అమ్మవారికి ప్రత్యేక పూజలు.. వేడుకగా అమ్మవారి ఊరేగింపు..

**బెళుగుప్ప, అక్టోబర్ 22:**
దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం బెళుగుప్ప తాండాలో శ్రీ బళ్ళారి దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా గ్రామస్తులు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం దీపావళి రోజు పండుగ నుంచి బుధవారం వరకు మూడు రోజులపాటు శ్రీ బళ్లారి దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని వివిధ రకాల పూలతోను విద్యుత్ దీపాలంకరణతో ఎంతో సుందరంగా అలంకరించారు.బెళుగుప్ప తాండా నుంచి ఉద్యోగం, తదితర కారణాలతో ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారందరూ గ్రామానికి పెద్ద ఎత్తున చేరుకొని అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామస్తులు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో 10వ తరగతిలో 584/600తో మొదటి స్థానంలో నిలిచిన డి. హితేంద్ర నాయక్‌కు 5,116 రూపాయలు, 569/600 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన ఎం.మదన్ నాయక్ కు 3,116 రూపాయలు,564/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిన యన్. సాయి కిరణ్ నాయక్ కు 2,116 రూపాయలను అందిస్తూ, వీరితో పాటు ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించిన ఎన్.రామకృష్ణ నాయక్,ఎన్.శివాజీ



ప్రత్యేక అలంకరణలో శ్రీ బళ్లారి దుర్గమ్మ అమ్మవారు
శ్రీ బళ్లారి దుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు

నాయక్, ఎం.వసంత్ కుమార్ నాయక్ లను ఘనంగా సన్మానించారు.అలాగే కబడ్డీ పోటీలను నిర్వహించి క్రీడాకారులను మెడల్స్ తో అభినందించారు. బుధవారం అమ్మవారి ఉత్సవాలలో భాగంగా శ్రీ బళ్ళారి దుర్గమ్మ అమ్మవారి చిత్రపటాన్ని పెద్ద ఎత్తున ట్రాక్టర్ లో వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. డ్రమ్స్ శబ్దాలతో యువత డీజే నృత్యాలతో పాటు, సాంప్రదాయ బంజారా నృత్యాలు చేస్తూ గ్రామంలో ఉత్సాహంగా ఉత్సవాలను జరుపుకున్నారు.



10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన డి. హితేంద్ర నాయక్‌ను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు. కబడ్డీ క్రీడాకారులను మెడల్స్‌తో అభినందిస్తున్న గ్రామ పెద్దలు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు

# పోగొట్టుకున్న సొమ్ము బాధితురాలికి అప్పగింత

**రాయదుర్గం, కనేకల్లు, అక్టోబర్ 22 :**
పోలీసులు తమ సేవా మనసుతో మానవత్వాన్ని చాటుకున్నారు. బస్సులో పోగొట్టుకున్న సొమ్మును గుర్తించి బాధితురాలికి తిరిగి అందజేసి ప్రజల చేత ప్రశంసలు అందుకున్నారు. వివరాలకు వెళితే గోపాలపురం గ్రామానికి చెందిన గీతమ్మ ఈనెల 17న తన గ్రామానికి వెళ్లేందుకు కనేకల్ క్రాస్ వద్దకు చేరుకున్నట్లు రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. ఈ క్రమంలో రద్దీగా ఉన్న సమయంలో బస్సు ఎక్కిందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో తోపులాట జరుగుతున్న సమయంలో బ్యాగు కిందకు పడిపోయిందని ఆయన తెలిపారు. బ్యాగ్ పడిపోయిందన్న విషయం తెలుసుకున్న ఆమె ఆందోళన చెందుతూ కనేకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. కనేకల్ క్రాస్ వద్ద జరిగిన వివరాలను బాధితురాలు గీతమ్మ వివరిస్తూ తన బ్యాగులో ఉన్న 22వేల నగదు ఆధార్ కార్డులు ఏటీఎం కార్డులు బ్యాంక్ పాస్ పుస్తకాలు ఉన్నట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు రూరల్ సీఐ కె వెంకటరమణ తెలిపారు. దీనిపై స్పందించిన కనేకల్ ఎస్సై నాగ మధు ప్రొబిషనరీ ఎస్సై నారాయణరెడ్డి ను కలిసి కనేకల్ క్రాస్‌లో అమర్చిన సీసీ కెమెరాల పుట్టేజిని పరిశీలించినట్లు రూరల్ సీఐ కె వెంకటరమణ తెలిపారు. ఆ సమయంలో మరో మహిళ అనంతపురం ఉన్న ఆస్పత్రికి పోవడానికి అదే బస్సు ఎక్కిందని, ఆ సమయంలోనే కింద పడి ఉన్న బ్యాగును తన వెంట తీసుకొని పోయిందని ఆయన తెలిపారు. తిరిగి వచ్చిన వెంటనే ఆ మహిళ కనేకల్ పోలీస్ స్టేషన్‌కు అప్పచెప్పినట్లు ఆయన తెలిపారు. అందులో ఉన్న 22 వేల రూపాయలు నగదుతో పాటు ఏటీఎం, పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు సురక్షితంగా తిరిగి బాధితురాలకి అందజేసినట్లు రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె వెంకటరమణ తెలిపారు. ఈ సంఘటనపై పోలీసుల చొరవను స్థానికులు ప్రశంసించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన కనేకల్ పోలీసుల అభినందనీయులని స్థానికుల పేర్కొన్నారు.



రికవరీ చేసిన సొమ్మును గీతమ్మకు అప్పగిస్తున్న ఎస్సై నాగ మధు, పోలీసులు

# జగన్మోహనరెడ్డిని కలిసిన నారాయణస్వామి

**పామిడి, అక్టోబర్ 22:**
మండల పరిధిలోని అనుంపల్లి సర్పంచ్ నారాయణస్వామి, వంకరాజుకాల్వ సర్పంచ్ కుమారుడు తలారి నరసింహ బుధవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని కలిశారు. ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలను ఎండగడుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిస్కారానికి కృషి చేస్తూనే పార్టీని మరింత బలోపేతం చేస్తూ రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని జగన్మోహనరెడ్డి వారికి దిశనిర్దేశం చేశారు. పామిడిలో పార్టీ కార్యకళాపాలు, నాయకుల పనితీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నైరుతీరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి నాయకత్వంలో మరోసారి గుంతకల్లులో వైసీపీ జెండాను ఎగురవేసి మిమ్మల్ని (జగన్మోహనరెడ్డి) తిరిగి ముఖ్యమంత్రిగా చేయటానికి సైనికుల్లా ముందుకు సాగుతామని ఆయనకు తెలియజేసినట్లు నారాయణస్వామి, నరసింహ వెల్లడించారు.



జగన్‌ను కలిసిన నారాయణస్వామి, నరసింహ

# పుణ్యక్షేత్రాల్లో ఘనంగా కార్తీక మాస వైభవం

**తాడిపత్రి, అక్టోబర్ 22:**
హిందువులకు అత్యంత పవిత్రమైన కార్తీక మాసం బుధవారం నుంచి ప్రారంభం కావడంతో తాడిపత్రి లోని శివాలయాలలో శివనామస్మరణతో మారు మ్రోగాయి. తాడిపత్రి కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అశ్వర్థంలో చక్ర భీమలింగేశ్వర స్వామి, జంబుల పాడులోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, ఓబులేసు కొనలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలతో పాటు పలు ఆలయాలలో భక్తులు పోటెత్తారు. వేకువజాము నుండే మహిళ భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు తరలి వెళ్లి ఆలయాలలో ప్రత్యేక దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ నెల రోజులు పాటు కొనసాగే పవిత్ర మాసంలో నియమ, నిష్ఠలతో పూజలు చేయడం వల్ల కోరికలు నెరవేరడంతో పాటు సంకల్పబలం చేకూరుతుందని తెలిపారు. ముఖ్యంగా ఉసిరికాయతో నేతి దీపాలను వెలిగిస్తే అపారమైన పుణ్యం లభిస్తుందని తెలిపారు. దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



అశ్వర్థంలోని శ్రీ చక్ర భీమలింగేశ్వర స్వామి
జంబులపాడులోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి



ప్రత్యేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

# శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి, అక్టోబర్ 22:**
కార్తీక మాసం మొదటి రోజును పునస్కరించుకొని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్ఛారణలతో జేసీ ప్రభాకర్ రెడ్డి, జేసీ ఉమ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన వసతులను పర్యవేక్షించారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువం

## ఎస్సై వెంకట రమణయ్య..

**యాడికి. అక్టోబర్ 22 :**
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం యాడికి చెన్నకేశవ స్వామి ఆలయం సమీపము నందు ఎస్సై వెంకటరమణ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరులను వారి త్యాగాలను మరిచిపోకూడదన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాల గురించి వివరిస్తూ ఆటో డ్రైవర్లకు సాధారణ ప్రజలకు పోలీసు అమరవీరుల సంస్మరణ గురించి తెలుపుతూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గౌరీ హెడ్ కానిస్టేబుల్ శివ గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మాట్లాడుతున్న ఎస్సై వెంకటరమణ

# దుద్దేకుంటలో ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి

## వాల్మీకి సోదరుల భారీ ఊరేగింపు.. డీజే నృత్యాలకు యువత స్టెప్పులు..

**బెళుగుప్ప, అక్టోబర్ 22:**
బెళుగుప్ప మండలం పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో బుధవారం వాల్మీకుల కుల దైవం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వాల్మీకి కుల పెద్దలు, సర్పంచ్ రత్నమ్మ,మాజీ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు



శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో భాగంగా భారీ ఊరేగింపు నిర్వహిస్తున్న వాల్మీకి సోదరులు



శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో భాగంగా భారీ ఊరేగింపు నిర్వహిస్తున్న వాల్మీకి సోదరులు

ఆధ్వర్యంలో శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ వాల్మీకి మహర్షి వివరించిన రామాయణాన్ని ప్రతి ఒక్కరూ అనుసరిస్తూ, కుటుంబాలలో తల్లిదండ్రులు, అన్నదమ్ముల మధ్య సాన్నిహిత్యాన్ని ఏ విధంగా అలవరొచుకోవాలి వంటి విషయాలను వాల్మీకి కుల పెద్దలు వివరించారు. అనంతరం శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ట్రాక్టర్ లో ఉంచి ప్రత్యేకంగా అలంకరించి భారీ ఊరేగింపు నిర్వహించారు. చిన్నారులు కలశాలతో,శ్రీ వాల్మీకి మహర్షి డీజే సాంగ్స్ కు యువత స్టెప్పు లేస్తూ, శ్రీ మహర్షి వాల్మీకి జెండాలను చేతబట్టి ఎంతో ఉత్సాహంగా జయంతి వేడుకలను నిర్వహించారు.

# రామ్‌చరణ్‌తో జోడీగా కృతి సనన్




ఇతర భాషల నుంచి చాలా మంది ముద్దుగుమ్మలు మన దగ్గరకు వచ్చి స్టార్స్ గా మారుతున్నారు. తెలుగు అమ్మాయిలకు మంచి అవకాశాలు వస్తున్నా కూడా ఇతర భాషల హీరోయిన్స్ మన దగ్గర స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. కన్నడ నుంచి వచ్చిన రష్మిక మందన్న తెలుగు సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. అలాగే హిందీ నుంచి వచ్చిన మృణాల్ మన దగ్గర టాప్ హీరోయిన్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది పేర్లు లిస్ట్ లో ఉంటాయి. అయితే ఇతర భాషల నుంచి వచ్చిన అందరు హీరోయిన్స్ సక్సెస్ అవ్వరూ.. కొంతమంది మాత్రం బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ అందుకుంటూ ఉంటారు. దాంతో తిరిగి తమ ఇండస్ట్రీకి చెక్కేస్తుంటారు. అలానే ఓ అమ్మడు తెలుగులో రెండు సినిమాలు చేసింది. రెండు పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? తెలుగులో డిజాస్టర్ అందుకుంది.. బాలీవుడ్ లోనూ పెద్దగా హిట్స్ లేవు. ఆయినా కూడా ఇప్పుడు ఓ బడా హీరో పిలిచి మరి ఛాన్స్ ఇచ్చాడు ఆ అమ్మడికి.. ఇంతకూ ఆమె ఎవరో కాదు.. బాలీవుడ్ పొడుగుకాళ్ల సుందరి కృతి సనన్. బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ గురించి చెప్పక్కర్లేదు. ఇప్పుడు హిందీలో సెటిల్ అయిన భామ.. ముందుగా తెలుగులోనే నటించింది. మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో వచ్చిన 1 నేనొక్కడినే చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత నాగచైతన్యతో కలిసి దోచేయ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యి అక్కడే వరుస సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ అనే సినిమా చేసింది. రామాయణం నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా డబుల్ డిజాస్టర్ అయ్యింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడికి సుకుమార్ ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాలో కృతి సనన్ హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. గతంలో సుకుమార్ తెరకెక్కించిన వన్ నేనొక్కడినే సినిమాలో కృతి హీరోయిన్ గా చేసింది. ఇప్పుడు మరోసారి ఆమెకు సుక్కు ఛాన్స్ ఇచ్చాడని తెలుస్తుంది.

# స్పీడ్ పెంచిన శ్రీనిధి శెట్టి



టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబినేషన్ ఫిక్స్ అయ్యింది. విక్టరీ వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపుదిద్దుకుంటున్న విషయం తెలిసిందే. హారిక అండ్ హాసిని చిత్ర నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. అయితే ఈ సినిమాలో కథానాయిక విషయంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా అంటూ పలువురి పేర్లు తెర మీదకు వచ్చినా చివరకు కన్నడ నటి శ్రీనిధి శెట్టిని ఫైనల్ చేశారు. తాజాగా మంగళవారం శ్రీనిధి జన్మదినాన్ని పురస్కరించుకుని మేకర్స్ శుభాకాంక్షలు తెలుపుతూ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే ఈ ఏడాది హిట్3 చిత్రంతో మంచి విజయం రుచి చూసిన శ్రీనిధి దీపావళికి తెలుసు కదా అనే సెన్సిబుల్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇది ఇలా ఉండగానే విక్టరీ వెంకటేశ్, త్రివిక్రమ్ వంటి అగ్ర స్థాయి టీమ్‌తో పని చేసే ఛాన్స్ దక్కడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుంగా పోయాయి. ఇప్పుడు ఈ చిత్రమే కాకుండా తమిళంతో అజిత్‌తో ఒకటి తెలుగులో మరో రెండు సినిమాలు సైతం అమ్మడి చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే.. ఇప్పటికే వెంకటేశ్ సూపర్ హిట్ చిత్రాలు 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ రచన చేశారు. దీంతో ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో విపరీతమైన అంచనాలు ఏర్పడ్డాయి. అదేవిధంగా తమన్ కాకుండా యానిమల్ ఫేం హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండడం విశేషం. కాగా ఈ మూవీ 2026 వేసవిలో ప్రేక్షకుల ఎదుటకు వచ్చే అవకాశం ఉంది.

# బాలీవుడ్‌లో బిజీగా మారిన శ్రీలీల



పైకి ఖాళీగా ఉన్నట్లే కనిపిస్తుంది కానీ నిజానికి చాలా బిజీగా ఉన్నారు శ్రీలీల. అస్సలు ఖాళీ లేకుండా ఉన్నారీ భామ. ఓవైపు టాలీవుడ్.. మరోవైపు బాలీవుడ్.. ఇంకోవైపు కోలీవుడ్.. అన్ని ఉడ్లలో మోస్ట్ వాంటెడ్ అయిపోతున్నారు శ్రీలీల. ముఖ్యంగా ముంబై నుంచి అమ్మడికి అదిరిపోయే అవకాశాలు వస్తున్నాయి. ఆల్రెడీ కార్తిక్ ఆర్యన్ హీరోగా శ్రీలీల హిందీలో డెబ్యూ చేస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ వేగంగా జరుగుతుంది. 2026 ఫస్టాఫ్‌లో విడుదల కానుంది ఈ చిత్రం. ఇది సెట్స్‌పై ఉండగానే.. మరో రెండు మూడు ఆఫర్స్ శ్రీలీల ఖాతాలో చేరిపోయేలా ఉన్నాయి. మరోవైపు రణ్‌వీర్ సింగ్‌తో అట్లీ దర్శకత్వంలో ఓ యాడ్ చేసారు శ్రీలీల. దీన్ని ఏకంగా ఓ సినిమా రేంజ్‌లో తెరకెక్కించారు అట్లీ. తెలుగులోనూ ఫుల్ బిజీగా ఉన్నారు శ్రీలీల. ఇప్పటికే పవన్‌తో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ షూట్ పూర్తి కాగా.. మాస్ జాతర అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ రెండింటి తర్వాత శ్రీలీల తెలుగులో గ్యాప్ తీసుకుంటున్నారు. మరోవైపు తమిళంలో పొంగల్‌కు పరాశక్తితో రాబోతున్నారు. మూడు ఇండస్ట్రీలను కవర్ చేస్తూ సూపర్ బిజీ అయిపోయారు ఈ బ్యూటీ. వరస సినిమాలైతే చేస్తున్నారు కానీ విజయాల విషయంలోమాత్రం కాస్త వెనకబడ్డారు శ్రీలీల. చివరగా గుంటూరు కారం పర్లేదనిపిస్తే.. భగవంత్ కేసరి హిట్ లిస్టులో చేరింది. ఆ తర్వాత పుష్ప 2లో కిస్ కిస్ కిసిక్ పాటతో దేశాన్ని ఊపేసారు ఈ బ్యూటీ. ఇప్పుడు మళ్లీ జోరు పెంచేస్తున్నారు. మరి ఇందులో ఆమె కోరుకున్న విజయం ఏ ఇండస్ట్రీ నుంచి వస్తుందో చూడాలి.



# రమ్యక్రిష్ణకు అంతమంది లైన్ వేశారా

తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో స్ట్రాంగ్ ఉమెన్ క్యారెక్టర్స్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన హీరోయిన్ రమ్యకృష్ణ . ఇటీవల జీ తెలుగు షో జయమ్ము నిశ్చయమ్మురాలో సందడి చేసింది. గ్లామర్ హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన రమ్యకృష్ణ, రాఘవేంద్రరావు దర్శకత్వంలో వరుసగా సినిమాలు చేసి స్టార్ స్టేటస్ దక్కించుకుంది. ఇక బాహుబలిలో శివగామి పాత్ర ద్వారా కెరీర్‌లో మరో మెట్టు ఎక్కిన విషయం తెలిసిందే. తాజాగా జగపతి బాబు షోకి హాజరైన రమ్యకృష్ణ ఆసక్తికర కామెంట్స్ చేసింది. అయితే రమ్యకృష్ణ ఎంట్రీతో షో హోస్ట్ జగపతిబాబు కుర్రాడిలా మారి, స్టైలిష్‌గా ప్రవర్తించడం, టీషర్ట్‌లో యంగ్ లుక్‌లో కనిపించడం, స్టెప్పులేసి రమ్యకృష్ణని ఇంప్రెస్ చేసుకోవడానికి ప్రయత్నించడం హైలైట్‌గా నిలిచింది. రమ్యకృష్ణ, తన ఫన్నీ ఎక్స్‌ప్రెషన్స్‌తో జగపతిబాబును కవర్ చేయడం, కౌంటర్ ఇచ్చి షోను మరింత ఆసక్తికరంగా మార్చడం ప్రేక్షకులను అలరించింది.మొత్తంగా రమ్యకృష్ణ, జగపతిబాబు మధ్య ఫన్నీ కౌంటర్ డైలాగ్స్, ఎంటర్టైనింగ్ ఎక్స్‌ప్రెషన్స్‌లు షోను సక్సెస్‌ఫుల్‌గా మార్చనున్నాయి.'నీకు చిన్నప్పట్నుంచి చాలా మంది సైట్ కొట్టడం, ప్రేమించడం, పడి దొర్లడం.. అని జగపతిబాబు చెబుతుండగానే .. 'ఇన్‌క్లూడింగ్ యూ(నువ్వు కూడా) అంటూ జగ్గు బాయ్ ముఖం మీదే నవ్వుతూ చెప్పేసింది. దీనికి జగపతి బాబు కూడా స్టైలింగ్ ఎక్స్ ప్రెషన్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ప్రోమోలు నెట్టింట వైరలవుతున్నాయి. కాగా, రమ్యకృష్ణ పాజిటివ్, నెగటివ్ పాత్రలలో ఆకట్టుకుంటూ ఉంటే, జగపతిబాబు కూడా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పవర్‌ఫుల్ రోల్స్‌తో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇలాంటి ఎంటర్‌టైనింగ్ కంటెంట్, బలమైన పాత్రల కలయిక, ప్రేక్షకుల మన్ననలు రమ్యకృష్ణ, జగపతిబాబులని టాప్ ఫేవరేట్స్‌గా నిలబెట్టింది. జగపతిబాబు, రమ్యకృష్ణ కలిసి పలు సినిమాల్లో నటించారు. ఆయనకు ఇద్దరు, బడ్జెట్ పద్మనాభం తదితర చిత్రాల్లో హీరో, హీరోయిన్లుగా నటించారు. ఇక జగపతి బాబు ప్రస్తుతం విలన్ గా, సహాయక నటుడిగా రాణిస్తున్నారు. అలాగే టీవీ షోలకు హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.